RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




సంపుటి : 04 సంచిక : 311 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శుక్రవారం, అక్టోబర్ 09 , 2026 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 04 Issue :311 Rangareddy Editor: Ganji Venkatesh Friday, October 09, 2026 Pages:8 Price: 3/-



## కేటీఆర్ పార్క్ వివాదంలో

# రేవంత్ కార్నర్

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)



హైదరాబాద్‌లోనే అత్యంత కీలకమైన కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఉన్న జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ కారిడార్లలో ట్రాఫిక్ నివారణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ప్రారంభంలో ఊ–అమెఎ ప్రాజెక్టు కింద వందల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 14 రకాల ఫ్లైఓవర్లు, అండర్–పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనుల సజావుగా నిర్వహణ కోసమే ఆగస్టులో పార్కు చుట్టూ రౌండ్ ది పార్క్ వన్ వే విధానాన్ని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పైలట్ ప్రాజెక్ట్‌గా అమల్లోకి తెచ్చారు. అయితే, ఈ వన్ వే పెట్టగానే ట్రాఫిక్ రద్దీ సడలిపోవడంతో, అసలు ఫ్లైఓవర్లు, అండర్–

03

# దమ్మంటే నాపై గెలవండి

హైదరాబాద్, అక్టోబరు 8 (పద్మక్రాంతి)



ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ

03



## బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) కన్నుమూత

ముంబాయి

బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (5) కన్నుమూసారు. గోవాలో అయన గుండెపోటుతో మృతిచెందారు. 1951 జనవరి 1న మహారాష్ట్రలో జన్మించిన నానా పటేకర్, హిందీ, మరాఠీ చిత్రాల్లో ప్రముఖ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మూడు జాతీయ చలనచిత్ర అవార్డులు అందుకున్నారు. నాలుగు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకుననారు. 2013లో నానా పటేకర్కు పద్మశ్రీ పురస్కారం లభించింది. 1978లో 'గమన్' సినిమాతో బాలీవుడ్ అరంగేట్రం చేసిన నానాకు క్రాంతివీర్, నటసామ్రాట్ చిత్రాలతో విశేష గుర్తింపు లభించింది.

## భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా

# 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026



హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)

తెలంగాణలో పారిశ్రామిక విప్లవానికి, భారీ పెట్టుబడుల ఆకర్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోంది. డిసెంబర్ 7 నుండి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' రాష్ట్ర రాజకీయ, ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించడంలో కీలకం కానుంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు కల్పిస్తున్న ప్రోత్సాహం.. ఇప్పుడు రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెడుతోంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 240 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు హైదరాబాద్‌కు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని కేవలం వ్యాపార కోణంలోనే కాకుండా, యువతకు అత్యధిక వేతనాలు లభించే ఉద్యోగాలను సృష్టించే ప్రధాన సాధనంగా చూస్తోంది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో దూసుకుపోతున్న హైదరాబాద్.., దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జీసీసీ మార్కెట్లలో అగ్రగామిగా నిలుస్తోంది. అనరాక్ ఫిక్కీ, జ్ఞినో, యునార్త్ ఐక్యూ వంటి ప్రముఖ సంస్థల నివేదికల ప్రకారం.. దేశంలో ఏర్పాటవుతున్న మొత్తం జీసీసీలలో సుమారు 40 శాతానికి పైగా వాటా హైదరాబాద్‌కే దక్కుతుండటం విశేషం. కెనడియన్ బ్యాంకింగ్ దిగ్గజం సీఐబీసీతో పాటు డోర్‌డాష్, బిట్రస్ట్, మెర్క్ షార్ప్ ఌ డోమ్, రెజెనెరాన్ ఫార్మాస్యూటికల్స్ వంటి దిగ్గజ కంపెనీలు నగరంలో తమ కేంద్రాలను ప్రారంభించడం ఇందుకు నిదర్శనం. రాజకీయంగా విపక్షాల విమర్శలను తిప్పకొట్టడంలోనూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ ఈ గ్లోబల్ సమ్మిట్ అధికార పార్టీకి అత్యంత కీలకం కానుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' కొనసాగింపుగా వస్తున్న ఈ సమ్మిట్ ద్వారా 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని విధానాలు, ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు పారిశ్రామిక వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పెట్టుబడిదారులకు

03





## భూమి నుంచి అంతరిక్షం వరకు జియో:

- 1,600 శాటిలైట్లు, 23 గ్రౌండ్ స్టేషన్లతో కనెక్టివిటీకి కొత్త విస్తరణ
- 6 లక్షలకు పైగా గ్రామాలకు కనెక్టివిటీ, సముద్ర ప్రాంతాలు మరియు సరిహద్దు ప్రాంతాలను అనుసంధానించే లక్ష్యం
- ఐఎంసీ థీమ్ 'స్కేల్ వితౌట్ బౌండరీస్';
- భూభాగం దాటి అంతరిక్షం వరకు జియో దృష్టి

న్యూఢిల్లీ, అక్టోబర్ 8,

భూమిపై మొబైల్ నెట్‌వర్క్‌లు, ఫైబర్ తర్వాత ఇప్పుడు జియో దృష్టి అంతరిక్షంపై పడింది. స–ుమారు 1,600 శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్, అలాగే భారత్‌లో 23 గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రణాళికపై కంపెనీ పనిచేస్తోంది. భౌగోళికంగా టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయడం కష్టమైన ప్రాంతాలకు కూడా కనెక్టివిటీని విస్తరించడం దీని లక్ష్యం. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2026లో జియో తన శాటిలైట్ కనెక్టివిటీ విజన్‌ను ప్రదర్శించింది. జియో దీనిని ×'సావరిన్ శాటిలైట్ కనెక్టివిటీ'×గా పేర్కొంది. ఇందులో సుమారు 1,600 లో ఎర్త్

03

## భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్ వాడుతున్నారన్నది అబద్ధం: ఎలాన్ మస్క్

ముంబై, అక్టోబరు 8, (పద్మక్రాంతి)

భారత్‌లో ఉగ్రవాద లేదా తిరుగుబాటు సంస్థలు తమ స్టార్‌లింక్ సేవలను వినియోగిస్తున్నాయన్న వార్తలను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. "భారత్‌లో స్టార్‌లింక్ సిగ్నల్స్ ప్రస్తుతం నిలిపివేయబడ్డాయి (స్విచ్ ఆఫ్). కాబట్టి, ఎవరైనా ఏ కారణం చేతనైనా వాటిని వినియోగించారనే వార్తల్లో వాస్తవం లేదు" అని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇటీవల మణిపూర్-మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని తిరుగుబాటు గ్రూపుల నుండి భారత భద్రతా దళాలు స్టార్‌లింక్ టెర్మినళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే మస్క్ స్పందించారు. అయితే, ఒక నిర్దిష్ట ప్రాంతంలో శాటిలైట్ సిగ్నల్స్ అందుబాటులో లేనప్పుడు, కేవలం టెర్మినల్స్ ఉన్నంత మాత్రాన ఇంటర్నెట్ సేవలను పొందడం సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, అక్టోబర్ 7న జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ 2026)లో స్పేస్‌ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ మాట్లాడారు. భారత భద్రతా నిబంధనలకు అనుగుణంగా దేశంలో ఇప్పటికే 20 గేట్‌వే సైట్లను ఏర్పాటు చేశామని, వినియోగదారుల డేటా దేశ సరిహద్దులు దాటకుండా కఠిన చర్యలు తీసుకున్నామని ఆమె వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అవసరమైన టెలికాం అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపులు పూర్తయితే వాణిజ్య సేవలను ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

## టీ పీసీసీ చీఫ్ సహా పలువురు

# మంత్రుల అరెస్ట్

### లోక్ భవన్ ముట్టడించడమే కారణం



హైదరాబాద్, అక్టోబరు 8

హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక్ భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక్ భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయించడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు ముమ్మాటికీ అక్రమమని, అప్రజాస్వామికమని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి పారదర్శకమైన ప్రక్రియను చేపట్టే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ కాంగ్రెస్ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం వీధిపోరాటాలు చేస్తుందని తేల్చిచెప్పింది. ముట్టడి నేపథ్యంలో

03



## ఎర్రవల్లిలో 45 ఎకరాల మిస్సింగ్

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న భూమి రికార్డులను సమర్పించాలని కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 22 ఏపై శాసనసభలో గత నెల 16వ తేదీన నిర్వహించిన చర్చలో ఆ భూములపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ విచారణ పురోగతిపై మంగళవారం రాత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

03



## తెలంగాణలో రోడ్డు ప్రమాదాలనివారణకు 4 ఈ

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)

తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించేందుకు 4ఇ విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అంశాల ఆధారంగా కార్యాచరణ చేపట్టనున్నారు. అధిక ప్రమాదాలు నమోదవుతున్న ఏడు జిల్లాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించడంతోపాటు రహదారుల్లోని లోపాలను గుర్తించి సరిచేయాలని సూచించారు.

03

## భోపాల్ లో జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్లు సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్



మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే జైలు వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో మహిళా జైలు అధికారుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. జైలు పరిపాలనలో సాంకేతికత భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని పోలీస్ రీసెర్డ్ అండ్ డెవలప్ మెంట్ బ్యూరో లోని సెంట్రల్ అకాడమీ ఫర్ పోలీస్ ట్రెనింగ్ సిపి పిటి కేంద్రంలో జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్లు అనే అంశంపై 5వ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జైలు పరిపాలనలో మహిళా సిబ్బంది పాత్ర, సేవలు, వృత్తిపరమైన అభివృద్ధి, నాయకత్వం, జైలు పరిపాలనలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు, ఉత్తమ విధానాలు వంటి అంశాలపై కేంద్ర మంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. ఈకార్యక్రమంలో బీపీఆర్డీ డైరెక్టర్ జనరల్ అలోక్ మిత్తల్, ఐజీ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ అండ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ జితేంద్ర సింగ్ మీనా, పలువురు

03

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాల వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ఈసీ వర్సెస్ సుప్రీం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థనే ఇబ్బందుల్లోకి నెట్టారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశంలో ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మరియు న్యాయపరమైన వివాదం నడుస్తోంది. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, కొంతమంది పౌర సమాజ కార్యకర్తలు ఆరోపణలు గుప్పిస్తుండగా, కోర్టులలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , సెంట్రలైజ్డ్ సాఫ్ట్‌వేర్ విధానాల వల్ల లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మిగిలిన కమిషనర్ల అభ్యంతరాలను పక్కనబెట్టారని కొందరు మాజీ బ్యూరోక్రాట్లు, కార్యకర్తలు ఆరోపిస్తూ ఆయనకు “పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ నోటీస్” పంపేందుకు ప్రయత్నించారు. జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దాఖలైన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత సంస్థ చట్టానికి లోబడే పనిచేస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను సమీక్షించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. మరొకవైపు కేంద్ర ఎన్నికల సంఘం తమపై వస్తున్న అంతర్గత విభేదాల వార్తలను ఖండించింది. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలన్నీ కమిషనర్లందరి సమ్మతితో ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది. అలాగే పారదర్శకతను పెంచేందుకు వీలుగా సమావేశాల అజెండాలను ముందే పంచుకోవడం, మినిట్స్ విడుదల చేయడం వంటి కొత్త మార్పులను కూడా ఈసీ ప్రకటించింభారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ూఎఖీ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించడం, ఫారమ్-6 నిబంధనలలో మార్పులు చేయడం వంటి కీలక నిర్ణయాలను మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి లు వ్యతిరేకించినప్పటికీ, జ్ఞానేశ్ కుమార్ ఒంటెత్తు పోకడలతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దాదాపు 14 సార్లు సహచర కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఫారం 6 వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటే వాటిని రద్దు చేస్తామని తాజాగా సుప్రీం కోర్టు చేసిన హెచ్చరికలతో ఈసీ చిక్కుల్లో పడింది. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని, అవి చట్టవ్యతిరేకంగా ఉంటే రద్దు చేస్తామని నిన్న (సోమవారం) సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఫారం-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగిస్తారు. అయితే దీనిలో ఏకపక్షంగా సవరణలు చేశారని దేశవ్యాప్తంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం 6లో.. గత ఎస్ఐఆర్‌లో తమ పేరు/ తల్లిదండ్రుల పేరు/ తాత, నానమ్మల పేరు ఉందా అన్న విషయం తెలపాలంటూ ఈసీ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం కోర్టు ఘాటుగా స్పందించింది. ఆ సవరణలను తాము ఆమోదించలేదని స్పష్టం చేసింది. మరోవైపు ఫారం-6 ఎలాంటి సవరణలూ చేయలేదని ఎన్నికల సంఘం కోర్టులో వాదించింది. తాము అదనంగా ఒక డిక్లరేషన్‌ను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పింది. పైగా ఈ మార్పులను బిహార్ ‘సర్’పై ఇచ్చిన మే నెల తీర్పులో సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని తెలిపింది. కాగా.. ఈసీఐ అధికారిక పోర్టల్‌లో ఫారం-6కు దరఖాస్తు చేసుకోవాలంటే ఈ అదనపు డిక్లరేషన్ తప్పనిసరిగా జతచేయాలి. ఇందుకోసం ఆ పోర్టల్‌లో ‘ఫిల్ ఫారం-6’, ‘ఫిల్ డిక్లరేషన్’ అని రెండు ఆప్షన్లు ఉంటాయి. ఇప్పుడు దీనిపై వివాదం రాజుకోవడంతో డిక్లరేషన్ ఆప్షన్‌ను ఈసీ తొలగించింది. ఇప్పుడు దీన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది, ఎవరి ఆదేశాలతో ఆ పత్రాన్ని తప్పనిసరి చేశారని ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీ పలు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. ఈ వ్యవహారం అధికార పక్షానికి లబ్ధి చేకూర్చేలా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా ఇండి కూటమి నేతలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ఒక బహుళ సభ్యుల కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సహజమని, అంతిమ నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరిగాయని వివరణ ఇచ్చింది. మరో వైపు ఏఐఎంఐఎం ప్రెసిడెంట్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ విషయంపై స్పందించారు. ఫామ్ 7 దరఖాస్తుల పేరుతో ఓట్లు తొలగించాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుమతామని హెచ్చరించారు. ఫామ్ 7 పేరుతో తప్పుడు దరఖాస్తులు లేదా అప్పీళ్లు సమర్పిస్తే వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి” అని కోరారు. ఈ అంశంపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది. ”ఫామ్ 7 దరఖాస్తుల విషయంలో అనర్హమైనవి సమర్పిస్తే తగిన చర్యలు తీసుకోవాలి” అని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. మరోవైపు, ‘సర్’ ప్రక్రియలో భాగంగా కర్ణాటకలో ఫామ్ 7 కింద దాదాపు నాలుగువేలకు పైగా ఓటర్ల పేర్లు తొలగించారని, వారిలో ఎక్కువ మంది ముస్లిం ఓటర్లు ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. .మొత్తం మీద జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థను గబ్బు పట్టించారన్న ఆరోపణలయితే దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విపక్షాలు సక్సెస్ అయ్యాయి. జ్ఞానేశ్ కుమార్ మీ తాత, అమ్మమ్మల ఓటర్ల కార్డు ఐడీ నెంబరు చెబుతావా? అంటూ నెట్టింట కామెంట్స్ కూడా పెడుతున్నారు.

# మగపిల్లల్ని వదలట్లేదు....

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)



తెలంగాణలో బాలురపై లైంగిక వేధింపుల కేసులు తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి. 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 62 మంది బాలురు పోక్సో కేసుల్లో బాధితులుగా నమోదైనట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. గతేడాది నమోదైన 61 కేసులను కేవలం 9 నెలల్లోనే ఈ సంఖ్య దాటినట్లు సమాచారం. తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం వెల్లడించిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పిల్లలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టం కింద 2024 నుంచి 2026 సెప్టెంబర్ వరకు తెలంగాణలో మొత్తం 127 మంది బాలురు బాధితులుగా నమోదైనట్లు వెల్లడైంది. 2024లో కేవలం నలుగురు బాలురే బాధితులుగా నమోదవగా.. 2025లో ఆ సంఖ్య ఒక్కసారిగా 61కి పెరిగింది. 2026లో సెప్టెంబర్ నాటికే మరో 62 మంది బాలుర కేసులు నమోదయ్యాయి. అయితే కేసుల సంఖ్య పెరగడాన్ని లైంగిక దాడులు అదే స్థాయిలో పెరిగినట్లు నేరుగా అర్థం చేసుకోకూడదని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడం, బాధితులను గుర్తించడం, బాధిత కుటుంబాలు పోలీసులను ఆశ్రయించడం వంటి కారణాలతో గతంలో వెలుగులోకి రాని ఘటనలు ఇప్పుడు రికార్డుల్లోకి వస్తుండొచ్చని వివరిస్తున్నారు. 2025లో నమోదైన 61 మంది బాల బాధితుల్లో హైదరాబాద్‌లోనే 24 మంది ఉన్నారు. ఖమ్మంలో 13 కేసులు నమోదు అయ్యాయి. 2026 తొలి 9 నెలల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 9 మంది బాలురు బాధితులుగా నమోదయ్యారు. మీర్‌చౌక్, శంషాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఏడుగురు చొప్పున బాధితులు నమోదైనట్లు తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం వెల్లడించింది. గచ్చిబౌలి, హైదరాబాద్, కరీంనగర్, నిర్మల్, వరంగల్ ప్రాంతాల్లో మూడేసి కేసులు నమోదైనట్లు పేర్కొంది. బాలురపై లైంగిక వేధింపులు జరిగినప్పటికీ అనేక సందర్భాల్లో అవి బయటకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. కుటుంబం పరువు పోతుందని.. ఇలాంటి ఘటనలు బయటికి చెబితే సమాజం ఏమనుకుంటుందనే భయం.. అవమానాలు వంటి కారణాలతో కొందరు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారని పేర్కొంటున్నారు. మరోవైపు.. తమకు ఎదురైన భయానక అనుభవాన్ని తమ తల్లిదండ్రులకు కూడా చెప్పేందుకు పలువురు బాలురు భయపడే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. ముఖ్యంగా నిందితుడు తమకు తెలిసిన వ్యక్తి అయినప్పుడు బాలుడు విషయాన్ని చెప్పడానికి మరింత ఇబ్బంది పడే అవకాశం ఉందని పోలీస్ అధికారులు చెబుతున్నారు. తాజాగా నమోదైన రెండు కేసుల్లోనూ బాధిత పిల్లలు తల్లిదండ్రులకు విషయం చెప్పడంతోనే ఘటనలు వెలుగులోకి వచ్చాయి. చందానగర్‌కు చెందిన 4 ఏళ్ల బాలుడిపై అతను చదువుతున్న పాఠశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డు లైంగిక దాడికి పాల్పడిన ఘటన 2024 ఫిబ్రవరిలో జరిగింది. నల్లగండ్లలోని పాఠశాలలో పనిచేసే 30 ఏళ్ల సెక్యూరిటీ గార్డు.. బాలుడిని ఆడియో, విజువల్ గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత బాలుడు జరిగిన విషయాన్ని తండ్రికి చెప్పడంతో విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. కేసును విచారించిన ప్రత్యేక పోక్సో కోర్టు ఈ ఏడాది జూలైలో నిందితుడిని దోషిగా తేల్చింది. అతడికి 5 ఏళ్ల జైలు శిక్ష విధించడంతో పాటు బాధిత బాలుడికి రూ.1 లక్ష పరిహారం అందించాలని ఆదేశించింది. మరో ఘటనలో 10 ఏళ్ల బాలుడిపై అతడి పొరుగింట్లో ఉండే బంధువు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. 2023 డిసెంబర్‌లో కామాటిపుర పోలీసులు కేసు నమోదు చేశారు. 29 ఏళ్ల నిందితుడు టీవీ చూపిస్తానంటూ బాలుడిని తన ఇంటికి పిలిచి లైంగిక దాడికి పాల్పడినట్లు కేసు నమోదైంది. ఈ విషయం ఎవరికైనా చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బాలుడిని బెదిరించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కొంతకాలం బాలుడు మౌనంగా ఉన్నాడు. చివరకు నొప్పి, రక్తస్రావం రావడంతో జరిగిన విషయాన్ని తండ్రికి చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు ఈ ఏడాది ఏప్రిల్‌లో నిందితుడిని దోషిగా నిర్ధారించి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. బాధిత బాలుడి తక్షణ అవసరాలు, వైద్యం, విద్య కోసం రూ.75 వేల పరిహారం అందించాలని సిఫార్సు చేసింది. తెలంగాణలో బాలురపై లైంగిక నేరాలకు సంబంధించి నమోదైన గణాంకాలు సమస్యలో ఒక భాగాన్ని మాత్రమే చూపిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. పోలీసుల వరకు చేరని ఘటనలు కూడా ఉండే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. పిల్లలు భయంతో, కుటుంబ సభ్యులు సామాజిక ఒత్తిళ్ల కారణంగా మౌనం పాటిస్తే నేరాలు అధికారిక రికార్డుల్లోకి ఎక్కవని చెబుతున్నారు. అందుకే బాలల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు కనిపించినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని.. పిల్లలు చెప్పే విషయాలను నిర్లక్ష్యం చేయకుండా వారి మాటలను నమ్మి స్పందించాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా తమకు తెలిసిన వ్యక్తుల నుంచే ప్రమాదం ఎదురయ్యే అవకాశాన్ని కూడా విస్మరించకూడదని చెబుతున్నారు. 2026లో కేవలం 9 నెలల్లోనే 62 మంది బాలురు పోక్సో కేసుల్లో బాధితులుగా నమోదవడం.. బాలుర భద్రత, అవగాహన, ఫిర్యాదు వ్యవస్థలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని మరోసారి ముందుకు తెచ్చింది.

# పెరిగిన ఆర్టీసీ ఎన్నికల వేడి

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో గుర్తింపు సంఘం ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సుదీర్ఘ కాలం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలు కేవలం కార్మిక సంఘాల హక్కుల సాధన కోసమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు 39వేల మందికి పైగా ఆర్టీసీ కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందుకే రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఈ ఎన్నికలు ప్రభావితం చేసే అవకాశం ఉందనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు పదేళ్ల విరామం తర్వాత కార్మికులు రహస్య బ్యాలెట్ ద్వారా తమ నాయకులను ఎన్నుకోనుండటంతో ప్రతిష్టాత్మకంగా మారింది. ఈసారి ఎన్నికల్లో కార్మిక సంఘాలు విభిన్న కూటములుగా ఏర్పడి బరిలో నిలిచాయి. ప్రధానంగా మూడు కూటములు ఏర్పడి హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కూడిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ , స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఒక కూటమిగా ఏర్పడ్డాయి. టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్, ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ సంయుక్తంగా జేఏసీ గా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. అలాగే తెలంగాణ జాయింట్ మజ్దూర్ యూనియన్ , బహుజన్ వర్కర్స్ యూనియన్ తదితర సంఘాలు మరో కూటమిగా బరిలోకి దిగాయి. ఈ సంఘాల వెనుక ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రధాన రాజకీయ పార్టీల హస్తం ఉండటంతో ఈ ఎన్నికలు కార్మిక క్షేత్రాన్ని తలపించడం లేదు.. అసలుసిసలు రాజకీయ యుద్ధాన్ని తలపిస్తున్నాయి. అధికార పార్టీ మద్దతు ఉన్న యూనియన్లు ఒకవైపు, ప్రతిపక్షాల బలంతో మరికొన్ని యూనియన్లు కార్మికులను ఆకట్టుకునేందుకు విభిన్న వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రచార పర్వం ఊపందుకోవడంతో కార్మిక సంఘాలు మేనిఫెస్టోలను, భారీ డిమాండ్ల పత్రాన్ని విడుదల చేశాయి. ప్రధానంగా 40 డిమాండ్లతో కూడిన చార్టర్‌ను జేఏసీ విడుదల చేయగా, అన్ని కూటములు కూడా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, వేతన సవరణ అమలు, ఏప్రిల్ 1, 2025 నుంచి రావాల్సిన వేతన సవరణ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న 2017, 2021 బకాయిల చెల్లింపు వంటి కీలక అంశాలను తెరపైకి తెచ్చాయి. అలాగే తార్నాక ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్, ప్రావిడెంట్ ఫండ్ బకాయిల క్రమబద్ధీకరణ, కొత్త బస్సుల కొనుగోలు, డిపోల అభివృద్ధి వంటి హామీలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ నాయకులు డిపోల వారీగా ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం యూనియన్ గుర్తింపుకే పరిమితం కాకుండా, కార్మిక వర్గంలో ఏ పార్టీకి పట్టుందనే దానికి నిదర్శనంగా మారుతాయి. ప్రభుత్వ విధానాలపై కార్మికుల్లో ఉన్న అభిప్రాయాన్ని ఈ బ్యాలెట్ బాక్సులు ప్రతిబింబించే అవకాశం ఉంది. ఉద్యోగుల సంక్షేమం కోసం గతంలో జరిగిన సమ్మెలు, ఆందోళనలు, ప్రభుత్వంతో జరిగిన చర్చలు అన్నీ నేడు ఓటర్ల మదిలో మెదులుతున్నాయి. ఒకవైపు కార్మికుల హక్కుల పరిరక్షణ, మరోవైపు రాజకీయ ఆధిపత్య పోరు మధ్య నడుస్తున్న ఈ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో నూతన సమీకరణాలకు తెరలేపడం ఖాయంగా కనిపిస్తోంది. అక్టోబర్ 9న జరగనున్న ఈ ఎన్నికల్లో కార్మికులు ఎవరి వైపు మొగ్గు చూపుతారు, ఏ కూటమి విజయఢంకా మోగిస్తుంది అనేది వేచి చూడాలి!

# మాటల యుద్ధం....

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)




సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఆరోపణలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రమైన రాజకీయ యుద్ధానికి దారితీశాయి. ముఖ్యమంత్రి కుమార్తె నైమిషా రెడ్డి వ్యాపారాలు, ఆస్తులపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు రాష్ట్రంలో కలకలం రేపాయి. ఇవి కేవలం రాజకీయ ఆరోపణలకు మాత్రమే పరిమితం కాలేదు. ఇరు పార్టీల మధ్య పరిస్థితిని మరింత అగ్గి రాజేశాయి. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల పెట్టుబడులు, ఫార్మా కంపెనీలు, ఆస్తులపై బీఆర్ఎస్ తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. ముఖ్యంగా మెడికవర్ హాస్పిటల్స్, కార్ల షోరూంలు, కార్పొరేట్ స్కూల్స్ అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం, పోస్టర్లు, బ్యానర్లు వేయడం పెద్ద దుమారం రేపింది. ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం.. సీఎం కుటుంబ సభ్యుల వ్యక్తిగత అంశాలను తెరపైకి తెచ్చి ఆరోపణలు గుప్పించడం అధికార వర్గానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఈ ఆరోపణలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖండించింది. సీఎం కుటుంబానికి ఎలాంటి సంబంధం లేని వ్యాపారాలను ఆపాదించడం ద్వారా బీఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని తెలిపింది. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలని బీఆర్ఎస్ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ వివాదం రాజకీయ వేదికల నుంచి పోలీస్ స్టేషన్లు, హైకోర్టు వరకు చేరింది. సీఎం కుటుంబంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, క్రిశాంక్ అరెస్ట్ పరిణామాలు రాజకీయంగా మరింత వేడెక్కాయి. సికింద్రాబాద్ కోర్టు ఆయన రిమాండ్‌ను తిరస్కరించడం, ఆ తర్వాత ఆయన తరఫున హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు కావడం, హైకోర్టు పోలీసులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించడం వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ముందుగా ప్రాథమిక విచారణ జరపాలని న్యాయస్థానం స్పష్టం చేయడం పోలీసుల తీరుపై చర్చకు దారితీసింది. ఈ మొత్తం ఉదంతంలో బీఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై ప్రశ్నించడంలో విఫలమయ్యామనే విమర్శల నుంచి దృష్టి మళ్లించేందుకే ఆ పార్టీ ఇలా చేస్తోందనే ఆరోపణలు లేకపోలేదు. అయితే.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఆ పార్టీ నేతలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ దీనిని తీవ్రంగా తిప్పికొడుతోంది. రాజకీయంగా ఎదుర్కొలేకనే ప్రతిపక్షం నీచ రాజకీయాలకు దిగుతోందని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని మండిపడుతోంది. రేవంత్ రెడ్డి కుమార్తె ఆస్తులు, వ్యాపారాల అంశాన్ని తెరపైకి తెచ్చి బీఆర్ఎస్ రాజకీయం చేయాలని చూస్తున్నప్పటికీ, ఇది ఆ పార్టీకి కత్తి మీద సాములా మారింది. ఒకవైపు ఆధారాలు చూపాలని అధికార పక్షం సవాలు విసురుతుండగా, మరోవైపు చట్టపరమైన చిక్కులు, న్యాయస్థానాల జోక్యం నేపథ్యంలో ఈ వివాదం రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో మరింత ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోం



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# టీ పీసీసీ చీఫ్ సహా పలువురు మంత్రుల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి ..

పెంచారు.

తెలంగాణ టార్గెట్ చేశారు

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి" అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా



చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పోరాటం ఆగదన్న రేవంత్

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో రాహుల్ గాంధీని నిర్బంధించిన అనంతరం, ఆయనను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, వారిని పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసుల తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.ఎన్నికల కమిషన్ (ఈసీ) ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని వివక్షా పూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఏకంగా ఎన్నికల కమిషన్‌నే పావుగా వాడుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడవని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## మొదటి పేజీ తరువాయి ..

### భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026

త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, అంతర్-విభాగ సమన్వయాన్ని పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జపాన్, పశ్చిమ ఆసియా దేశాలకు చెందిన పలు కంపెనీలు తమ భారతీయ కార్యకలాపాల విస్తరణ కోసం హైదరాబాద్ వైపు చూస్తుండటం, బలమైన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా వ్యవస్థ నగరానికి అదనపు బలంగా మారుతుండటం శుభపరిణామం.మొత్తంగా, 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' కేవలం వ్యాపార సదస్సు మాత్రమే కాకుండా? తెలంగాణ రాజకీయ, ఆర్థిక పటాన్ని మార్చేసే చారిత్రక వేదికగా నిలవనుందడంలో ఎలాంటి సందేహం లేదు. పారదర్శక పాలన, వేగవంతమైన నిర్ణయాలతో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలపడానికి ప్రభుత్వం శాయశక్తుల ప్రయత్నిస్తోంది.

# కేబీఆర్ పార్క్ వివాదంలో రేవంత్ కార్నర్

పాస్‌ల ప్రతిపాదనలనే పక్కనబెడుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఊహించని యూ-టర్న్ నిర్ణయం ప్రభుత్వంపై తీవ్ర విమర్శల తుఫానును తెచ్చిపెట్టింది. విపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు అర్బన్ ప్లానర్లు కేవలం వన్ వే విధానంతోనే ట్రాఫిక్ తగ్గుతుందని తెలియడానికి రూ. వందల కోట్ల అంచనా వ్యయాలు, ప్రణాళికలు దేనికి? అని ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్ట్ పేరు చెప్పి పార్క్ చుట్టుపక్కల ఇప్పటికే అనేక చెట్లను నరికివేయడం, రోడ్లను తవ్వేసి మౌలిక వసతులను ధ్వంసం చేయడం వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం నీళ్లపాలైందని మండిపడుతున్నారు. సరైన ముందస్తు అధ్యయనం లేకుండా నిధులు వెచ్చించి పనులు మొదలుపెట్టి, ఇప్పుడు సింపుల్ పరిష్కారం లభించింది అని చెప్పి ప్రాజెక్ట్ పక్కన పెట్టడం అనాలోచిత విధానానికి పరాకాష్ట అని విమర్శిస్తున్నారు.మరోవైపు, పౌరులు, వాహనదారుల నుండి కూడా ఈ వన్ వే పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రౌండ్ తిరగడం వల్ల జంక్షన్ల వద్ద సిగ్నల్ రహిత ప్రయాణం సాగుతున్నప్పటికీ, చిన్న దూరాలకు కూడా కిలోమీటర్ల కొద్దీ చుట్టూ తిరగాల్సి రావడం వల్ల అదనపు సమయం, ఇంధనం వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు యూ-టర్న్ల వద్ద కొత్త తరహా ట్రాఫిక్ చిక్కులు వచ్చిపడుతున్నాయని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ వన్ వే వల్ల సర్దుబాటు అయినా, భవిష్యత్ హైదరాబాద్ ప్రజావసరాలకు ఇది సరిపోతుందా? నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల సంఖ్యను బట్టి చూస్తే, రాబోయే 5 నుండి 10 ఏళ్లలో కేబీఆర్ పార్క్ చుట్టూ వాహనాల రద్దీ రెట్టింపు కావడం ఖాయం. ఒక సాధారణ పోలీస్ ఆర్గనైజ్డ్ వన్ వే లూప్ తాత్కాలిక ఊరటనిస్తుందే తప్ప, పెరుగుతున్న భవిష్యత్తు నగర అవసరాలకు ఇది ఏమాత్రం శాశ్వత పరిష్కారం కాదని రవాణా నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ఇలా ముందస్తు ఆలోచనలు లేకుండా నిర్ణయాలు సవరించుకోవడం వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లానింగ్ తీరుపై నమ్మకం సడలుతోంది. ఒకవైపు ప్రజాధనం వృథా కాగా, మరోవైపు భవిష్యత్తు అవసరాలకు తగ్గట్లుగా మౌలిక వసతుల నిర్మాణం నిలిచిపోవడం వల్ల దీర్ఘకాలంలో నగర ప్రజలే నష్టపోతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తాత్కాలిక సర్దుబాట్లతో సరిపెట్టకుండా, పర్యావరణాన్ని కాపాడుతూనే భవిష్యత్తు వాహన రద్దీని తట్టుకునేలా సింగిల్ ఎలివేటెడ్ కారిడార్ లేదా లోతైన సైంటిఫిక్ ప్లానింగ్‌తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. లేనిపక్షంలో ఈ 'వన్ వే ప్రయోగం' ప్రజాధనాన్ని వృథా చేసిన మరో విఫల వ్యూహంగా చరిత్రలో మిగిలిపోతుందనడంలో సందేహం ఉండదని అంటున్నారు.

# భోపాల్ లో జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్లు సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మొదటి పేజీ తరువాయి ..

బీపీఆర్డీ అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. యూనిఫాం వెనుక ఉన్న మహిళలు ఉద్యోగ ఒత్తిడి, మానసిక ఆరోగ్యం, ఉత్తమ పద్ధతుల నుంచి సంస్థాగత మార్పుల వరకు, ఆదర్శ జైలు మాన్యువల్ మార్గదర్శకాల నుంచి ఆధునిక సంస్కరణాత్మక వ్యవస్థ వరకు, ఖైదీ తల్లులు వారి పిల్లలు నిర్బంధం నుంచి సంరక్షణ విషయంలో నిరంతర సహాయం వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో జైలు సంస్కరణలకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. గత కొన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జైళ్లను ఆధునీకరించడానికి, ఖైదీల పునరావాసం, సంస్కరణలకు సహాయం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తున్నాం. అయితే, ప్రస్తుత జైలు చట్టాలు, నిబంధనలు, నియమాల్లో మార్పులు చేయడంలో ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. యూనిఫాం సేవల్లో మహిళల పాత్రలో గత కొన్నేళ్లుగా గణనీయమైన మార్పు వచ్చింది. మహిళలు కమాండర్లు, పరిపాలకులు, శిక్షకులు, దర్యాప్తు అధికారులు, కౌన్సిలర్లు, పాలసీ నిపుణులు, సంస్థాగత నాయకులుగా కీలక పాత్ర పోషిస్తున్నారు.జైలు పరిపాలనలో మహిళా అధికారుల పాత్ర ప్రత్యేకమైనది. జైలు వ్యవస్థ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం. జైలులో ఉన్న వ్యక్తుల మానవీయ, మానసిక, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, క్రమశిక్షణను కాపాడటం జైలు వ్యవస్థ బాధ్యత. జైలు అధికారులు-సంరక్షకులుగా, నిర్వాహకులుగా, నాయకులుగా, మార్గదర్శకులుగా ఉంటూ మార్పును తీసుకువచ్చే వ్యక్తులుగా పనిచేయాలి. మహిళా ఖైదీల నిర్వహణ, వారితోపాటు జైలులో ఉండే పిల్లల సంరక్షణ, వారి భద్రత, కుటుంబ సభ్యులతో సంబంధాలను కొనసాగించడం, ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తి శిక్షణ, పునరావాసం,విడుదలకు సిద్ధం చేయడం వంటి అంశాల్లో మహిళా అధికారుల పాత్ర ఎంతో కీలకమైనది. బీపీఆర్డీ జాతీయ సాయిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. దీని పరిధి



కేవలం పోలీసింగ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇందులో సంస్కరణాత్మక పరిపాలన, పరిశోధన, శిక్షణ, సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పద్ధతులను విస్తరించాయి. బీపీఆర్డీ క్షేత్రస్థాయి అనుభవాలు, పరిశోధన ఫలితాలు, విధాన రూపకల్పన మధ్య ఒక వారధిగా పనిచేయగలదు. ఆధునిక జైలు వ్యవస్థలో మహిళా ఖైదీల అవసరాలు, పరిస్థితులు వేర్వేరుగా ఉండవచ్చని మనం అర్థం చేసుకోవాలి. అందుకే వారికి ఆరోగ్య సేవలు, ప్రసూతి మరియు ప్రజనన ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, పిల్లల సంరక్షణ, భద్రత, వ్యక్తిగత గోప్యత, విద్య, వృత్తి నైపుణ్యాలు, సమాజంలో తిరిగి కలిసే అవకాశం వంటి అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు అవసరం కావచ్చు. అందువల్ల, జైలు పరిపాలనలో మహిళల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకునే విధానం ఉండాలి.

# దమ్ముంటే నాపై గెలవండి

సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

# ఎర్రవల్లిలో 45 ఎకరాల మిస్సింగ్

మొదటి పేజీ తరువాయి ..

విచారణ పురోగతిపై సీఎం కమిటీ సభ్యులను ప్రశ్నించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందని అధికారులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్ 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని నిర్మించాలని సీఎం ఆదేశించారు.అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని, వచ్చే జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినిగియోంచే వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ ప్రాంతం ఆయనకు రాజకీయంగా, వ్యక్తిగతంగా అత్యంత కీలకం అన్న సంగతి తెలిసిందే. గతంలో కేసీఆర్ ఎక్కువ సమయం ఇక్కడే గడుపుతుండటంతో దీనిని రాజకీయంగానూ ఓ ముఖ్య కేంద్రంగా భావిస్తారు. దాదాపు మూడు వారాల క్రితం శాసనసభలో ఈ భూముల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించగా.. ఇప్పుడు అధికారికంగా విచారణ, నోటీసుల జారీ దశకు చేరుకుంది. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ స్పందన ఎలా ఉండబోతుందనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# తెలంగాణలో రోడ్డు ప్రమాదాలనివారణకు 4 ఈ

మొదటి పేజీ తరువాయి ..

కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, అధికారులు, సేవ్ ఫౌండేషన్ ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్‌లో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు.రోడ్డుప్రమాదాలు, వాటి కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్యను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 4ఇ విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రోడ్డు భద్రతను నాలుగు కీలక అంశాలుగా విభజించి సమగ్ర చర్యలు చేపట్టడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటికి కారణాలను విశ్లేషించి, మరణాలను తగ్గించేలా జిల్లా సాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నారు.డీజీపీ కార్యాలయం నుంచి రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి ఏడు జిల్లాల కలెక్టర్లు, నలుగురు పోలీస్ కమిషనర్లు, సంబంధిత యూనిట్ అధికారులు, సేవ్ ఫౌండేషన్ ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. టార్గెట్ జీరో ఫెటాలిటీ డిస్ట్రిక్ట్స్ ఇన్ తెలంగాణ అంశంపై జరిగిన ఈ సమావేశంలో ఆయా జిల్లాల్లో ప్రమాదాల తీవ్రత, కారణాలు, నివారణ చర్యలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు డీజీపీ తెలిపారు. ఇందులో తెలంగాణకు చెందిన ఏడు జిల్లాలు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో ప్రతి ప్రమాదానికి సంబంధించిన కారణాలను లోతుగా విశ్లేషించి, ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్లాక్‌స్పాట్లు, రహదారి నిర్మాణ లోపాలు, సరైన సైన్‌బోర్డులు లేకపోవడం, వెలుతురు సమస్యలు వంటి అంశాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని సూచించారు.ప్రమాదం జరిగిన తర్వాత క్షతగాత్రులకు అందే వైద్యం కూడా ప్రాణాలను కాపాడటంలో కీలకమని డీజీపీ పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి అత్యవసర సేవలు త్వరగా చేరుకునేలా వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రుల్లో గోల్డెన్ అవర్‌లో చికిత్స అందేలా సమన్వయం పెంచాలని సూచించారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, డ్రైవర్లలో అవగాహన, ప్రమాదకర డ్రైవింగ్‌పై కఠిన చర్యలకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.

4ఇ అంటే ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్

అవగాహన (ఇటబీఇజీబితినీని): డ్రైవర్లు, విద్యార్థులు, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడం.

ఇంజినీరింగ్ (ఇనిణతినివవతీతినిణ): ప్రమాదాలకు కారణమయ్యే రహదారి డిజైన్ లోపాలు, బ్లాక్‌స్పాట్లు, మలుపులు, వెలుతురు, సైన్‌బోర్డులు తదితర సమస్యలను గుర్తించి సరిచేయడం.

అమలు (ఇనిటనీతీఇవఎవనిబి): వేగ పరిమితులు, హెల్మెట్, సీట్‌బెల్ట్, డ్రంక్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా చర్యలు తీసుకోవడం.

అత్యవసర సహాయం (ఇఎవతీణవనిఇఎ రాబీజూజూనీతీబి): ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్, పోలీసు, వైద్య బృందాలు స్పందించేలా వ్యవస్థను బలోపేతం చేసి, క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో అత్యవసర చికిత్స అందించడం.

# భూమి నుంచి అంతరిక్షం వరకు జియో:

మొదటి పేజీ తరువాయి ..

లో ఎర్త్ ఆర్బిట్ (ఒఇా) శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్ను ప్రదర్శించారు. డిజైన్, ఇంజినీరింగ్, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ నుంచి లాంచ్, డిప్లాయ్‌మెంట్, ఆపరేషన్స్ వరకు మొత్తం విలువ శ్రేణిపై భారత్‌లోనే నియంత్రణ ఉండేలా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నది జియో విజన్.ఈ ప్రణాళికలో 23 ప్రతిపాదిత గ్రౌండ్ స్టేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయి. ఇవి శాటిలైట్ నెట్‌వర్క్‌ను భారత భూభాగంలోని టెరెస్ట్రియల్ మౌలిక వసతులతో అనుసంధానిస్తాయి. అదే సమయంలో శాటిలైట్ నెట్‌వర్క్‌ను జియో ఇప్పటికే కలిగి ఉన్న టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రణాళిక కూడా ఉంది.జియో ప్రదర్శనలో భారత భూభాగం మరియు సముద్ర ప్రాంతాలకు 100 శాతం కవరేజ్, అలాగే 6 లక్షలకు పైగా గ్రామాలకు కనెక్టివిటీ అందించే విజన్‌ను చూపించారు. మారుమూల గ్రామాలు, ద్వీప ప్రాంతాలు, సరిహద్దు ఔట్‌పోస్టులు ప్రధాన దృష్టి ప్రాంతాలుగా ఉన్నాయి. వీటితో పాటు ఎంటర్‌ప్రైజ్ కనెక్టివిటీ, రిమోట్ సైట్లు, ఏవియేషన్, మారిటైమ్, ప్రభుత్వ రంగం, రక్షణ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో కూడా ఈ సాంకేతికతను వినియోగించే అవకాశాలను ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో డైరెక్ట్-టు-డివైస్ (ఆ2ఆ) కాలింగ్ సదుపాయాన్ని కూడా ప్రస్తావించారు.ఈ ఏడాది ఇండియా మొబైల్ కాంగ్రెస్ థీమ్ 'స్కేల్ విథౌట్ బౌండరీస్'. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐఎంసీ 10వ ఎడిషన్‌ను ప్రారంభించారు. సాంకేతికత, కనెక్టివిటీని సంప్రదాయ పరిమితులను దాటి విస్తరించాలన్న ఆలోచనను ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది. టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్‌ల పరిమితులను దాటి అంతరిక్ష ఆధారిత మౌలిక వసతుల ద్వారా కనెక్టివిటీని విస్తరించే జియో శాటిలైట్ ప్రణాళిక దీనికి ఒక సాంకేతిక ఉదాహరణగా నిలుస్తోంది.ప్రస్తుతం 1,600 శాటిలైట్లు, 23 గ్రౌండ్ స్టేషన్లు రెండూ ప్రతిపాదిత ప్రణాళికలో భాగమే. అయితే దిశ మాత్రం స్పష్టంగా ఉంది. భూమిపై ఉన్న నెట్‌వర్క్‌లను అంతరిక్ష ఆధారిత నెట్‌వర్క్‌లతో అనుసంధానిస్తూ కనెక్టివిటీని భూమి నుంచి అంతరిక్షం వరకు తదుపరి సాయికి తీసుకెళ్లేందుకు జియో సిద్ధమవుతోంది.

## ఓటర్ల హక్కులను హరిస్తున్న బీజేపీ కుట్రలను అడ్డుకోవాలి

- రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం.- మంత్రి పొన్నం



పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో పిసిసి చీఫ్,మంత్రుల తో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఓటర్ల హక్కులను హరిస్తున్న బీజేపీ కుట్రలను అడ్డుకోవాలి. ఓటర్ల జాబితాలో అక్రమాలు, అర్హులైన ఓటర్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోరాటం చేస్తున్నామని అన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం. రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎస్సీ, ఎస్టీ, గిరిజనులు, మైనారిటీలు, బలహీన వర్గాల ఓటు హక్కును కాపాడుతామని అన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుంది. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడటం కాంగ్రెస్కు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణలో కాంగ్రెస్ నాయకత్వంలో ఓటర్ల హక్కుల పరిరక్షణ ఉద్యమం ఉధృతం జరుగుతుంది. ఓటర్ల హక్కులను కాపాడే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలనీ డిమాండ్ చేస్తున్నాం. 'ఓటును కాపాడుకుందాం. రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం . ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# అండర్-18 ఖోఖో జిల్లా స్థాయి ఎంపికలు

నర్సాపూర్, అక్టోబర్ 8 (పద్మక్రాంతి)

మెదక్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-18 బాలబాలికల జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలను ఈ నెల 10న నర్సాపూర్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. హరికిషన్, ప్రధాన కార్యదర్శి బి. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.
నర్సాపూర్‌లోని టీజీటీడబ్ల్యూఆర్ఎస్‌లో ఉదయం 10 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 2026 డిసెంబర్ 31 నాటికి 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న క్రీడాకారులు మాత్రమే ఎంపికలకు అర్హులని తెలిపారు. 01-01-2009 లేదా ఆ తర్వాత జన్మించిన వారు మాత్రమే పాల్గొనాలని సూచించారు.



ఎంపికల్లో వయస్సు, ఎత్తు, బరువులను పరిగణనలోకి తీసుకుని ఇండెక్స్ స్కోర్‌ను నిర్ణయిస్తారని, వయస్సు, ఎత్తు (సెంటీమీటర్లలో), బరువు (కిలోలలో) కలిపి ఇండెక్స్ స్కోర్‌ను లెక్కిస్తారని తెలిపారు. బాలురు, బాలికలు రెండు విభాగాల్లోనూ ఇండెక్స్ స్కోర్ 250 పాయింట్లకు మించకూడదని స్పష్టం చేశారు.
ఎంపికలకు హాజరయ్యే ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా బోనఫైడ్ అర్హత పత్రాన్ని వెంట తీసుకురావాలని, దానిపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతకం ఉండాలని సూచించారు. అలాగే వయస్సు ధ్రువీకరణ పత్రంతో పాటు అవసరమైన ఇతర పత్రాలను కూడా తీసుకురావాలని కోరారు.
జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో మెదక్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.
-- ఎస్. హరికిషన్, అధ్యక్షుడు
-- బి. శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి
మెదక్ జిల్లా ఖోఖో అసోసియేషన్
ఫోన్: 9963770406

# సాకి చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు





- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు..
- సినీ, జానపద కళాకారులతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

పటాన్చెరు,అక్టోబర్,8,(పద్మక్రాంతి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటాన్చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తెలిపారు.గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై అక్టోబర్ 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మునిసిపల్ అధికారులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా పటాన్చెరు, జెపి కాలనీ డివిజన్లో పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన వేలాది మంది మహిళలు సాకి చెరువు కట్టకు తరలి వస్తారని.. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు.మహిళలు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక లైటింగ్, విశాలమైన పార్కింగ్, ఆకర్షణీయమైన వేదిక, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే ఘాట్ వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గజ ఈతగాళ్లను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకల్లో సినీ, జానపద కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక అని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో సాకి చెరువు కట్టకు తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మహిళల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా, సురక్షితంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.సాకి చెరువుతోపాటు బండలగూడ, రామచంద్రాపురం, అమీన్పూర్, బీరంగూడ, తెల్లాపూర్, ముత్తంగి, బొల్లారం పరిధిలోని బతుకమ్మ ఘాట్లను సైతం సద్దుల బతుకమ్మ పండుగకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ కృష్ణవేణి, ఏఈలు లావణ్య, ఫైజన్, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార భద్రతతోనే ఆరోగ్య సమాజం







- మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించాలి
- గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి

పటాన్చెరు,అక్టోబర్ 8,(పద్మక్రాంతి):

మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, సమతుల్య ఆహారంపై అవగాహన పెంపొందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి అన్నారు.
గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్--పోషణ మాసం వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు అందిస్తున్న పోషకాహార సేవలు, ఆరోగ్య కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన కుటుంబానికి మహిళల ఆరోగ్యం పునాది వంటిదని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పోషకాహార లోపం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, అందువల్ల చిన్నారులకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటిలో పోషకాహారంపై అవగాహన పెరిగితేనే సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై గ్రామాలు, కాలనీల్లో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ జయరాం నాయక్, ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్, రామ్మోహన్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల దాహం తీర్చిన దాత

పాపన్నపేట,అక్టోబర్ 08, (పద్మక్రాంతి)

మండల పరిధిలోని కుర్తివాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అంబిరి సతీష్ రావు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. దీంతో విద్యార్థులకు తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం కానుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెట్టుకింది శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు అంబిరి సతీష్ రావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. పాఠశాలకు అవసరమైన సదుపాయం అందించిన దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దాత అందించిన సహాయం పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
అంబిరి సతీష్ రావు చేసిన సహాయానికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో నీటి సౌకర్యం మరింత మెరుగుపడేందుకు ఈ నీటి సదుపాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# క్షయ నిర్మూలనలో 'ధర్మపురం' ఆదర్శం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సర్పంచ్ అశ్విని

దేవరుప్పుల, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సర్పంచ్ అశ్విని ఎంపిడివో మేనక తదితరులు

'టీబీ ముక్త్ భారత్' (TB Mukt Bharat) లక్ష్య సాధనలో విశేష కృషి చేసిన దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామ పంచాయతీకి అరుదైన గౌరవం దక్కింది. టీబీ (క్షయ) వ్యాధి నిర్మూలనలో గ్రామం కనబరిచిన అత్యుత్తమ ప్రతిభకు గాను జనగామ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ధర్మపురం గ్రామ సర్పంచ్ దౌపాటి అశ్వినికి ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మేనక పౌడెల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశ్విని మాట్లాడుతూ.. గ్రామాన్ని టీబీ రహితంగా తీర్చిదిద్దడంలో అహర్నిశలు శ్రమించిన గ్రామ పాలకవర్గానికి, అధికారులకు, వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు, తమకు నిరంతరం సహకరించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్టీఐ పరిరక్షణ కమిటీ
# మండల అధ్యక్షుడిగా కాసాని రాజు

దేవరుప్పుల, అక్టోబర్ 08(పద్మక్రాంతి):



ఆర్టిఐ నూతన మండల అధ్యక్షుడు కాసాని రాజు

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిరక్షణ కమిటీ దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా పెద్దమడూరు గ్రామానికి చెందిన కాసాని రాజు నియమితులయ్యారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జనగామ జిల్లా అధ్యక్షుడు జావీద్ పాషా సూచనల మేరకు ఈ నియామకం జరిగినట్లు సంస్థ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా రాజుకు ఆయన సూచించారు.తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కాసాని రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అండగా ఉంటూ ఆర్టీఐ చట్టం పటిష్ట అమలుకు తన వంతుగా అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# చికిత్స పొందుతు గృహిణి మృతి

పాపన్నపేట. అక్టోబర్. 08 (పద్మక్రాంతి)



రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయలు అయి ఆసుపత్రి లో చికిత్స పొందుతు ఓ మహిళా మృతి చెందిన సంఘటన నాగ్సాన్ పల్లి లో గురువారం చోటుచేసుకుంది. పాపన్నపేట పోలీసులు, కూటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చెల్మెట్టి ఎల్లమ్మ వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణానికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన నాగ్సాన్ పల్లి కి వచ్చేందుకు ఏడుపాయల కమాన్ వద్ద రాత్రి సమయం లో వేచి ఉన్న సమయం లో ఏడుపాయల నుండి కమాన్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు డి కొనడంతో తలకు తీవ్ర గాయాలు కావడం తో స్థానికులు వెంటనే క్షతగాత్రు రాలైన ఎల్లమ్మ ను మెదక్ ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించగా పరీక్షించిన డాక్టర్లు పరిస్థితి విషమించడం తో భాగ్యనగరం లోని ప్రయివేటు ఆసుపత్రి కి తరలించగా గత మూడు రోజులు గా చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలు కుటింబికులు పాపన్నపేట పోలీసులకు పిర్యాదు చేయడం తో పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీలో
# ఇంటింటికి ఆరోగ్య సర్వే

- సుమారు 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు



బోడుప్పల్, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):



టీబీ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వస్థ్య నగరం కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీలో ఇంటింటికి ఆరోగ్య పరీక్షలు, ఎక్స్రే క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన సుమారు 200 మందికి బిపి, షుగర్ పరీక్షలతో పాటు ఎక్స్ రే తీసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షుడు రూపని విష్ణు, జనరల్ సెక్రెటరీ ప్రదీష్ ప్రాకిల్, ఉపాధ్యక్షులు రామన్ కోల్ జయశంకర్, వరికుప్పల రాజు, కోశాధికారి బొమ్ము సుదర్శన్ రావు, రాజు మొగిలి, కాలనీవాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# వైభవంగా బతుకమ్మ దసరా ఉత్సవాలు

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్
- పెద్దమడూరులో వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు
- మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ పానుగంటి గిరి పాలకవర్గం

దేవరుప్పుల, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, పూలను దైవంగా ఆరాధించే మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను మండలంలోని పెద్దమడూరు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస-్తున్నారు. ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలో మహిళలకు ఎనలేని ప్రాధాన్యత ఉంటుందని, వారు సంబురంగా బతుకమ్మ ఆడేందుకు వీలుగా గ్రామంలో భారీ ఏర్పాట్లు చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.సాధారణంగా తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు, కానీ పెద్దమడూరు గ్రామంలో ఏడో రోజే సద్దుల వేడుకలు జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత అని ఆయన వెల్లడించారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఈ సద్దుల వేడుకలకు బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి, పాలకవర్గ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.బతుకమ్మల ఆటపాటలు, నిమజ్జనం కోసం చెరువు వద్ద విద్యుద్దీపాల అలంకరణ తదితర పనులను వారు వేగవంతంగా పూర్తి చేయిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు ఉప సర్పంచ్ సంపత్ వార్డు మెంబర్లు శ్రీశైలం సోమయ్య మల్లేష్ వరలక్ష్మి యాదగిరి పార్టీ నాయకులు కిషోర్ కుమార్ నరేందర్ రెడ్డి నవీన్ నాయక్ కొండయ్య సత్తయ్య బీరయ్య శ్రీనివాస్ రవి సంపత్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమడూరులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు

# నాటుసారాతో వ్యక్తి పట్టివేత

## - 4 లీటర్ల సారా, బైక్ స్వాధీనం

మహబూబాబాద్,బయ్యారం, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):



మహబూబాబాద్ జిల్లా బయ్యారం నుండి స్టేషన్ గుండ్రాతిమడుగు వెళ్లే రహదారిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా లునావత్ శ్రీను అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నాటుసారాతో పట్టుబడ్డాడు.
అతనిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 4 లీటర్ల నాటుసారా మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.
ఈ తనిఖీలలో ఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రియాజ్, గోపి పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



రామకృష్ణాపూర్ అక్టోబర్ 8 (పద్మక్రాంతి):

రామకృష్ణాపూర్ పట్టణం పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ సెగ్యం వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పోషకాహారం విద్యపై ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం నరేందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, పా-ఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పరిరక్షణకు ఉద్యోగుల సమరభేరి

## బిఎమ్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ధర్నా ప్రారంభం




పటాన్ చేరు,అక్టోబర్ 8,(పద్మక్రాంతి):

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి పూర్తి స్థాయి వర్క్ లోడ్ కేటాయించాలని, ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో బీపీఎంఎస్ ఉద్యోగులు గురువారం నుంచి వారం రోజుల పాటు ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రెస్ నోట్‌ను అధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పవన్ కుమార్ విడుదల చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, దేశ రక్షణ అవసరాలకు అత్యంత కీలకమైన ఉత్పత్తులను అందించే ఒక వ్యూహాత్మక సంస్థ అని స్పష్టం చేశారు. ఇలాంటి సంస్థల్లో నిరంతర ఉత్పత్తి, ఆధునీకరణ, సాంకేతిక నైపుణ్యం, అనుభవజ్ఞులైన మానవ వనరుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవ-సరం ఉందని తెలిపారు. ఫ్యాక్టరీకి తగిన పనిభారం లేకపోవడం వల్ల యంత్రాలు, మౌలిక వసతులు, మానవ వనరులను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడటమే కాకుండా, భవిష్యత్తులో ఉ ద్యోగ భద్రతపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉ ందని ఆందోళన వ్యక్తం చేశారు.హొ
పెరుగుతున్న రిటైర్మెంట్లకు అనుగుణంగా శాశ్వత నియామకాలు చేపట్టాలని, అవసరమైన మెటీరియ-ల్స్ మరియు స్పేర్స్ సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరారు. దేశ రక్షణ అవసరాలకు అత్యంత కీలకమైన అర్జున్, టి-72 వంటి యుద్ధతులకు సంబంధించిన పనిభారాన్ని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి కేటాయించాలని డిమాండ్ చేశ-ారు.హఫ్యాక్టరీని కాపాడాలి - పనిభారాన్ని పెంచాలి - ఉద్యోగ భద్రతను కాపాడాలి" అనే నినాదంతో కార్మికులందరూ ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేసీఎం సభ్యులు వెంకటేష్, ప్రదీప్, వర్క్ కమిటీ సభ్యులు రవి, శ్రీధర్, ఓఎఫ్ఎంఎస్ ముఖ్య నాయకులు బాల్ నర్సయ్య, వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, సూరి బాబు, లక్ష్మణ్, నవీన్ కుమార్, అరుణ్ కుమార్ ఓఎఫ్ఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు

# నమోదు చేసుకోవాలి

- బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదుకు ఏర్పాట్లు






బోడుప్పల్, అక్టోబర్ 08,(పద్మక్రాంతి):

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 11, 12 డివిజన్ల మాజీ జడ్పిటిసి, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు గురించి సమావేశం ఏర్పాటు చేశారు. 2021 సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా పట్టభద్రులు ఓటు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరుతూ, రిజిస్ట్రేషన్ క్యాంపెయిన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో ప్రారంభించారు. అర్హత గల పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బందారం శ్రీధర్ గౌడ్, ఉప్పరి విజయ్, సామాల మనోహర్ రెడ్డి, కీర్తన్ రెడ్డి, శ్రీకాంత్, మురళి, కృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫుడ్ సేఫ్టీ మేళా

పాపన్నపేట,అక్టోబర్08 (పద్మక్రాంతి)





మెదక్ జిల్లా,పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్,జిల్లా స్త్రీశిశు శంక్షేమశాఖ,డీఐఈఓ ఆదేశాల మేరకు పోషక ఆహార మేళాను (ఫుడ్ ఫెస్ట్) కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు నిర్వహించారు.మేళలో 25 స్టాల్స్ లలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార వంటకాలు విద్యార్థిని, విద్యార్థులతో చేసుకొని వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అధ్యక్షతన ఫుడ్ ఫెస్ట్ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్, డి డబ్ల్యు ఓ హేమభార్గవి, సిడిపిఓ వెంకట రమణ ,పాపన్నపేట సుప్రవైజర్స్,సిడబ్ల్యూసి మెంబర్ కె. ఉప్పలయ్య ,డిసిపిఓ నాగరాజు,పోషణ మాస ప్రోగ్రాం ఇంచార్జి జూనియర్ లేక్చరర్ జి. శ్రీనివాస్,స్థానిక కళాశాల అధ్యాపకులు,జి.సతీష్, జె.శ్రీనివాస్,ఎస్.సంతోష్ కుమార్,బి.ప్రవీణ్ కుమార్, సంధ్యారాణి,బి.రమేష్, కె.నవీన్ కుమార్ , టి.ప్రణీత్ రెడ్డి, బి.మధుసూదన్,టి. దేవదాస్ లు పాల్గొన్నారు. పోషణ మాసం చివరి రోజు కావడం వల్ల కూరగాయలతో బతుకమ్మను బోనంతో జిల్లాలోని పోషణ మాసం ఫుడ్ సేఫ్టీ కార్యక్రమాలకి ముగింపు పలికారు.పిల్లలు రోజు కడుపు నింపుకొని రావడం మాత్రమే తెలుసు కానీ మనం రోజువారీ ఆహారం లో పోషక విలువలు ఉన్న ఆహారం ఎంత ఎంత తీసుకోవాలి అనే విషయం, స్థానికంగా అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలు వాటి పోషక విలువలు తెలుసుకొని తక్కువ న్యూట్రిషన్ కింద పిల్లల వంటకాలను రుచిచేసి చూసారు.పోషక విలువలు ఉన్న స్థానికంగా ఉన్న పదార్థాలను తీసుకొని చేసిన వంట కలను బహు-మతులను అందజేశారు.పోషణకు తీసుక్కోవాల్సిన ఆహారం తీసుకొని ఆహారం జంక్ ఫుడ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరుపై

# మహబూబాబాద్ పట్టణ ముస్లింల నిరసన

మహబూబాబాద్, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):



కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సర్ పేరుతో దేశంలోని ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపిస్తూ, ఆయన చర్యలకు నిరసనగా మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో పట్టణ ముస్లింలు ధర్నా నిర్వహించి.ఆయన బర్తరఫ్ కు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ముఫ్తీ అలంగీర్ మాట్లాడుతూ, మూడున్నర కోట్ల జనాభా ఉన్న తెలంగాణలో అనుమానాల పేరిట 94 లక్షల మందికి నోటీసులు పంపించడంతోనే జ్ఞానేశ్ కుమార్ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు.
దేశంలోని దళిత, మైనార్టీలకు ఓటు హక్కు లేకుండా చేయడమే జ్ఞానేశ్ కుమార్ ఉద్దేశంలా ఉ ందని, ఆయనపై సుప్రీంకోర్టు సైతం కోపంగా ఉ ందని ఆయన చర్యలను తీవ్రంగా ఖండించారు.
మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నుండి ఎలాంటి స్కీముల కోసం, ఉ ద్యోగాల కోసం, రిజర్వేషన్ల కోసం తాము ఎప్పుడూ పోరాటం చేయలేదని, ఈసారి ఓటు హక్కు కోసం పోరాటం చేయడం చాలా బాధాకరమని, ఈ దేశానికి మూలవాసులైన ముస్లింలను ఇలా ఓటు హక్కు లేకుండా చేసి మా భవిష్యత్తు తరాలను ఈ దేశ పౌరులు కాకుండా చేయడమే జ్ఞానేశ్ కుమార్ ఆలోచనలా ఉందని" విమర్శించారు.
తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గ-నైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, "ముస్లిం, దళితులకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వం దళిత, ముస్లింల ఓటు హక్కును తొలగించడానికే జ్ఞానేశ్ కుమార్ ను చీఫ్ ఎన్నికల కమిషనర్ గా ఎన్నుకుందని, దేశవ్యాప్తంగా దళిత, ముస్లింలలో ఓటు హక్కు పట్ల భయాందోళనలకు గురిచేస్తున్న జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని, దేశవ్యాప్తంగా జ్ఞానేశ్ కుమార్ పై జరుగుతున్న వ్యతిరేకతను సుప్రీంకోర్టు సైతం దృష్టిలో పెట్టిందని, ఆయనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి తక్షణమే బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు ఓటు హక్కు పట్ల కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పించాలని" కోరారు.
ఈ కార్యక్రమంలో ఫకీర్ ఆసిఫ్, ఇస్మాయిల్, సయీద్ అహమ్మద్ రిజ్వీ, హాఫీజ్ అక్బర్, ఖయ్యూం, ఖలీల్, జమీల్, సయ్యద్ జాకీర్, నదీమ్ ఖాన్, ఫజల్, నయీమ్, యూసుఫ్, మహబూబ్ పాషా, జానీ, సాదిఖ్, ఇమామ్, మఖ్బూల్, వాహెద్, అంజద్, జియా, సాబీర్, అమీర్, కరాటే ఖాజా, జహీర్, గౌస్, ఉస్మాన్, కలీమ్, అక్రమ్, ఖాజా, జాకీర్, ఆలీం, పాషా, ఫిరోజ్, అలీం, మున్నా, యాఖుబ్, జావిద్, ముబీన్, అన్వర్, సాజిద్, సలీం, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కాంట్రాక్టు కార్మికుల

# కాలపరిమితి పెంచాలి

- - పారిశుద్ధ్య, నీటి సమస్యలపై వినతి
- - టీబీజీకేఎస్ నాయకులు



రామకృష్ణాపూర్ అక్టోబర్ 8 ( పద్మక్రాంతి):

రామకృష్ణాపూర్ పరిసర ప్రాంతాల్లో గల కార్మిక వాడల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సత్వరమే నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం సివిల్ డిపార్ట్మెంట్ సీనియర్ ఓవర్సీస్ ఆర్ సుదర్శన్, ఓవర్సీస్ లవ కుమార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న దసరా పండుగ నేపథ్యంలో మంచినీటి వినియోగం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అదేవిధంగా బిజోన్ ఏరియాలో కార్మిక వాడల్లో పారిశుధ్య సమస్యలు కూడా ఎక్కువ సమస్యలు కూడా ఎక్కువ ఉన్నాయని తెలిపారు. పారిశుద్ధ్యనికి సంబంధించిన సివిల్ కాంట్రాక్టు కార్మికుల కాలా పరిమితిని పెంచి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కార్మికుల సమస్యలను పరిష్కరించి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ సివిల్ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

శుక్రవారం, అక్టోబర్ 09, 2026

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

రైతులు తప్పని సరిగా

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ శ్రీనివాస్



**పద్మక్రాంతి అక్టోబర్ 08, (చేవేళ్ల ప్రతినిధి):**

రైతులు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి క్లస్టర్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు.గురువారం తొలుకట్ట గ్రామ పంచాయతీలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగింది.ఈసంధర్భంగా రైతులందరు పార్మర్ రీజిస్ట్రేషన్ చేయిచుకున్నారు. సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా తప్పని సరిగా చేయించుకోవాలని లేనిచో లేనిచో పీఎం కిసాన్ కింద 2000 రూపాయలు, (యూరియా) మసాలా డీఏపి వంటివి అందవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత కోల్పోతారని శ్రీనివాస్ రైతులకుసూచించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణం ఖరీదు

- రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ఉద్యోగి దుర్మరణం

**పద్మక్రాంతి అక్టోబర్ 08, (చేవేళ్ల ప్రతినిధి):**



కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. డ్రైవర్ నిర్లక్ష్యంతో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తుల్లో ఓ వ్యక్తి దుర్మరణం చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మొయినాబాద్ కు చెందిన వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి అయిన దుబ్బ సుభాష్ (35) తన ద్విచక్ర వాహనం టీఎస్ 07 జీకె 5452 పై బయలుదేరాడు. ఆ సమయంలో అతనితో పాటు ఛత్తీస్‌గఢ్ మొయినాబాద్ సురభిలో నివాసం ఉంటూ సెంట్రింగ్ పనులు చేసే జయంత్ బల్(41) ప్రయాణిస్తున్నాడు. వారు హైదరాబాద్ వైపు వెళ్తుండగా హైదరాబాద్ వైపు నుండి వస్తున్న టీఎస్ 07 హెచ్ సీ3 402 నంబర్ గల కారును ఎదురుగా అతివేగంతో దూసుకు వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.కారు డ్రైవర్ పుత్తారి నవీన్ నిర్లక్ష్యం అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా కారును నడుపుతూ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టటంతో ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న దుబ్బా సుభాష్‌కు తలకు తీవ్ర రక్తగాయం కావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం భాస్కరా హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈప్రమాదంలో జయంత్ బల్‌కు తలకు తీవ్ర గాయాలతో పాటు ఎడమ కాలుకు గాయాలు కావడంతో భాస్కరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మృతుడు అన్న దుబ్బ వీర ప్రసాద్ తన తమ్ముడు కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో చనిపోయాడు అని ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదుదారుడు మేరకు పోలీసు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కత్తితో బెదిరించి నగదు, మొబైల్ ఫోన్లు దోపిడీకి పాల్పడిన**

## ముగ్గురు గుర్తు తెలియని దుండగులు

**పద్మక్రాంతి అక్టోబర్ 08, (చేవేళ్ల ప్రతినిధి):**

పాత ఇనుప సామాన్ల దుకాణంలో నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తుతెలియని మరో ముగ్గురు దుండగులు కత్తులతో బెదిరించి నగదు దోచుకొని మొబైల్ ఫోన్లతో పరారయ్యారు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున 3గంటలకు శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ బ్రిడ్జ్ వద్ద పాత సామాన్ల దుకాణంలో దోపిడీ సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.ఫతేపూర్ బ్రిడ్జ్ వద్ద పాత సామాన్ల దుకాణం నిర్వహిస్తున్న బాలిచక్రం రాజశేఖర్, వయస్సు 26 సంవత్సరాలు, తన తమ్ముడు ఎల్లప్పతో కలిసి 07.10.2026 రాత్రి సుమారు 10:00 గంటలకు దుకాణం మూసి, దుకాణంలోనే నిద్రిస్తున్నారు. 08వ తదీన తెల్లవారుజామున సుమారు 03:00 గంటలకు ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దుకాణం తలుపు కొట్టి, పాత సామాన్లు అమ్మేందుకు వచ్చామని చెప్పి తలుపు తెరిపించుకున్నారు. తలుపు తెరిచిన వెంటనే ముగ్గురు వ్యక్తులు దుకాణంలోకి ప్రవేశించి, వారిలో ఒకరు కత్తితో రాజశేఖర్‌ను బెదిరించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తికి ఛాతిపై కత్తి తగలడంతో స్వల్ప గాయామైంది. అనంతరం మిగిలిన ఇద్దరు వ్యక్తులు డబ్బులు ఎక్కడ ఉన్నాయని బెదిరించి, దుకాణంలోని కౌంటర్ మరియు రాజశేఖర్ ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేసి, అందులో ఉన్న సుమారు రూ.20,000/- నుండి రూ.25,000/- నగదును బలవంతంగా దోచుకున్నారు. అదేవిధంగా రాజశేఖర్ మరియు అతని తమ్ముడు ఎల్లప్పకు చెందిన రెండు పోకో మొబైల్ ఫోన్లను కూడా లాక్కొని పారిపోయారు. ఆముగ్గురు గుర్తు తెలియని దుండగులు యాక్టివా స్కూటీపై అక్కడి నుంచి పరారయ్యారు. ముగ్గురు నిందితులు తెల్లగా ఉండి, గడ్డం కలిగి, ప్యాంట్ మరియు షర్ట్ ధరించి ఉన్నారని, వారిలో ఇద్దరి ఎత్తు సుమారు 5.6 నుండి 5.9 అడుగులు, మరొకరి ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉంటుందని బాధితుడు తెలిపాడు. నిందితులు తనకు పరిచయం లేనివారేనని, తిరిగి చూస్తే గుర్తుపట్టగలనని పేర్కొన్నాడు. ఈ ఘటనపై శంకర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను గుర్తించి పట్టుకునేందుకు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు మరియు ఇతర ఆధారాలను సేకరించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితులను త్వరలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**డోర్నకల్ / మహబూబాబాద్, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నుంచి...

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ కిషన్ నాయక్, గొల్లపల్లి రజనీకాంత్ లకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు హాజరయ్యారు.



ఈ కార్యక్రమంలో బహుజన మహిళా వేదిక రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమారి, టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్, కేజీబీవీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి మాలోతు మంజుల, టీజీఏ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోత్ భద్రు నాయక్, భాస్కర్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల వీరస్వామి, ధరావత్ బద్రు నాయక్, జిల్లా కార్యదర్శి దాసరి మహేందర్, ఐక్యవేదిక జిల్లా నాయకులు ధరావత్ వీరన్న, బానోత్ హరి నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అసోసియేషన్ నాయకులు నాయిని కుమారస్వామి, తెలంగాణ గెజిటెడ్ ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి డీపీ గణేష్, ఆదివాసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర కార్యదర్శి వట్టం భాగ్యమ్మ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల ప్రతినిధి భవాని, కొరవి మాజీ జెడ్పీటీసీ వీరభద్రం, కొరవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలెగాని శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఐక్యవేదిక నాయకులు ఇద్దయ్య, కోటయ్య, విజయ్ కుమార్, రమేష్, యాకూబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్చార్జి విద్యాధికారి మందుల శ్రీరాములు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలు గుగులోత్ కిషన్ నాయక్, గొల్లపల్లి రజనీకాంత్ లు మాట్లాడుతూ, విజిలెన్స్ కమిటీ సభ్యులుగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఎస్సీ, ఎస్టీ చట్టాలను సక్రమంగా అమలు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మూడేళ్ల పాలనలో ఆలేరుకు ఒరిగిందేమీ లేదు**

**భూదందాలు, క్రషర్ల అక్రమాలపై ఎమ్మెల్యే ఐలయ్య సమాధానం చెప్పాలి**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి**

## ఆలేరు అభివృద్ధి జరగలే..

# ఐలయ్యనే అభివృద్ధి చెందిండు

**ఆలేరులో అవినీతి, అక్రమాలు పెచ్చు మీరాయి**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 8 (పద్మక్రాంతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఆలేరు నియోజకవర్గంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదని, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబం మాత్రమే ఆర్థికంగా అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో భూదందాలు, అక్రమ మైనింగ్, క్రషర్ల వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటిపై ఎమ్మెల్యే ఐలయ్య ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి (ఎం) లో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కరెంటు కోతలపై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ధర్నా అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని పట్టించుకోకుండా కుటుంబ ఆర్థిక ప్రయోజనాలపైనే దృష్టి సారించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ఆలేరు నియోజకవర్గం అంగుళం కూడా






అభివృద్ధి చెందలేదని అన్నారు. బొమ్మల రామారం, ఆత్మకూర్ మండలాల్లో చోటుచేసుకున్న భూ వివాదాలు, ఆక్రమణల వెనుక ఎమ్మెల్యే అనుచరులు, బినామీల ప్రమేయం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని కల్లూరి పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే ఐలయ్య స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాజాపేట మండలం చల్లూరు పరిసరాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్, స్టోన్ క్రషర్ల నిర్వహణపై కూడా ఆయన పలు ఆరోపణలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ ను నడుపుతున్నారనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. క్రషర్ల వ్యవహారంలో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయన్న ఆరోపణలపై కూడా ఆయన వివరణ ఇవ్వాలని కోరారు.

**'దేవుడిపై ప్రమాణం చేయాలి'**

తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని నిరూపించుకోవాలంటే ఎమ్మెల్యే ఐలయ్య బహిరంగంగా స్పందించాలని కల్లూరి సవాల్ చేశారు. ఆత్మకూర్, బొమ్మల రామారం భూముల వ్యవహారాలతో, చల్లూరు క్రషర్ల వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తన స్వగ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో గానీ, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా గానీ, తాను పూజించే పరమశివుడిపై గానీ ప్రమాణం చేసి ప్రకటించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉందన్నారు. ఆరోపణలపై తక్షణమే ప్రజల సమక్షంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆలేరు ప్రజలే తగిన సమాధానం చెబుతారని కల్లూరి హెచ్చరించారు.

## రాహుల్ గాంధీకి చిన్న గీత పడినా

# బీజేపీ పునాదులు కదిలిపోతాయి: జ్యోతి రమేష్ నాయక్




**మహబూబాబాద్, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా సెంటర్ లో బ్లాక్ డే సందర్భంగా రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ మహమ్మద్ ఖలీల్, ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మా అగ్రనేత, దేశ భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచిగా ప్రజలు భావిస్తున్న రాహుల్ గాంధీ పై ఒక్క చిన్న గీత పడినా సహించేది లేదని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న ఈ నిరసనను అణచివేయాలని చూస్తే, అది మరింత ఉధృతమై ప్రజా ఉద్యమంగా మారుతుందని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. నిరసనకారుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోకుండా ఇదే వైఖరిని కొనసాగిస్తే, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.

అదేవిధంగా ఓటర్ల జాబితా, ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై తలెత్తిన ఆరోపణలపై ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో సమాధానం ఇవ్వాలని, భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే, అదే గొంతు మరింత బలంగా మారుతుంది" అంటూ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎగ్జిబిషన్ షాపింగ్ కుట్రలను మానుకోవాలి

**- అక్రమంగా పెడితే తగలబెడతాం: క్లాత్ మర్చంట్ గార్మెంట్ అసోసియేషన్ హెచ్చరిక**

**జడ్చర్ల అక్టోబర్ 8 పద్మ క్రాంతి**

సీఎంఆర్ కార్పొరేట్ సంస్థ ఎగ్జిబిషన్ షాపింగ్ పేరుతో జడ్చర్ల పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో షాపింగ్ మాల్ నిర్వహించడానికి మరోసారి కుట్రలు పన్నుతుందని, అలా మరోసారి ప్రారంభానికి దిగితే అడ్డుకుంటామని, ఆ షాపింగ్ మాల్ ను తగలబెడతామని జడ్చర్ల క్లాత్ మర్చంట్ గార్మెంట్ అసోసియేషన్ సీఎంఆర్ యాజమాన్యాన్ని హెచ్చరించింది. గురువారం జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం తమ ఆధ్వర్యంలో జడ్చర్లలో నిర్వహిస్తున్న సీఎంఆర్ ఎగ్జిబిషన్ షాపింగ్ మాల్ ను అడ్డుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో బంద్ చేయించామని తెలిపారు. అయితే సీఎంఆర్ యాజమాన్యం తమ పలుకుబడితో రాష్ట్ర, జిల్లా అధికారుల సహకారంతో మళ్లీ తెరిచేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాము సంవత్సరాల తరబడి షాపులకు కిరాయిలు కడుతూ, వర్కర్లకు జీతాలు ఇస్తూ పండుగ సీజన్లపై ఆధారపడి జీవిస్తున్నామని, కార్పొరేట్ సంస్థలు పండుగ సీజన్లో ఎగ్జిబిషన్ల పేరుతో తమ పొట్ట కొడుతున్నాయని, దీంతో వర్కర్లకు పని లేకుండా పోతుందని, కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ మాల్ ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేశారు. సీఎంఆర్ మాల్ బంద్ కు సహకరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్, సభ్యులు జయకృష్ణ, మోహన్, గోపి, మురళి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# చదువుపై దృష్టి పెట్టి ఆర్థిక స్వతంత్రం సాధించాలి:

## విద్యార్థినులకు సూచించిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి

**మహబూబాబాద్, అక్టోబర్ 08 (పద్మక్రాంతి):**

ఈ నెల 11న (అక్టోబర్ 11, 2026) జరగనున్న 'అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని' పురస్కరించుకుని మహబూబాబాద్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి స్వాతి మురారి పాల్గొని విద్యార్థినులకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ముందుగా స్థానిక రత్న టెక్నో స్కూల్ లో జరిగిన సదస్సుకు న్యాయమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. పిల్లల భద్రతను నిర్ధారించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైల్డ్ లైన్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఏ విధంగా పనిచేస్తుందో ఆమె వివరించారు. ఆపదలో ఉన్న పిల్లలు, లేదా వారి గురించి సమాచారం తెలిసిన వారు తక్షణమే '1098' చైల్డ్ హెల్ప్ లైన్ మరియు ఉచిత న్యాయసహాయం నంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు.





అనంతరం కళాశాల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన బీసీ బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. అక్కడ యువతులను ఉద్దేశించి మాట్లాడుతూ డీఎల్ఎస్ఏ ద్వారా అందించే న్యాయ సేవల గురించి అవగాహన కల్పించారు. న్యాయ సేవా అధికార సంస్థల చట్టంలోని సెక్షన్ 12(సి) ప్రకారం మహిళలందరికీ ఉచితంగా న్యాయ సహాయం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు.

పోక్సో చట్టం గురించి వివరిస్తూ యువతకు ఆమె కీలక సూచనలు చేశారు. క్షణికమైన ఆకర్షణల కోసం తప్పుడు అడుగులు వేస్తే అది వారి జీవితాలతో పాటు, నేరానికి పాల్పడిన వారి జీవితాన్ని, చివరకు రెండు కుటుంబాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు.

ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ, బాలికలు కేవలం చదువు, సాధికారతపైనే దృష్టి సారించాలని ఉద్బోధించారు.

"ప్రస్తుతం మీరంతా మీ తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, కష్టపడి చదివి ఒక్కసారి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించి చూడండి.. ఎవరిపైనా ఆధారపడకుండా సొంతకాళ్లపై నిలబడటం అనేది ఎంతో గొప్ప, గర్వకారణమైన అనుభూతి. ప్రతి బాలికా ఆ అనుభూతిని సొంతం చేసుకోవాలి" అని ఆమె స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు.

చివరగా, మహిళలు, విద్యార్థినులు ఎలాంటి న్యాయ సహాయం లేదా సలహాలు కావాలన్నా జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ నల్సా టోల్ ఫ్రీ నంబర్ 15100 కు కాల్ చేసి ఉచితంగా సేవలు పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం సంక్షేమ అధికారి ఎల్. సుష్మ, రత్నా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ సాబీర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా ప్రైవేట్ స్కూల్ టీచర్ మృతి

**పద్మక్రాంతి అక్టోబర్ 08, (చేవేళ్ల ప్రతినిధి):**

అనుమానాస్పదంగా ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ మృతి చెందింది. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెడ్డి కాలనీలో ఈనెల 7వ తేదీన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథను ప్రకారం ఇలా ఉన్నాయి. రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న బండారి స్నేహలత (29) ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు సుమారు తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం కాగా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్నేహలతకు అప్పుడప్పుడు ఫిట్స్/మూర్ఛ రావడంతో వైద్య చికిత్స పొందుతూ మందులు వాడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 7వ తేదీన సాయంత్రం సుమారు 04:00 గంటలకు ఆమె బెడ్‌రూమ్ తలుపును లోపలి నుంచి గడియ పెట్టుకుని ఉండగా, కుటుంబ సభ్యులు కిటికీలోంచి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే తలుపు పగలగొట్టి ఆమెను కిందకు దించి, చికిత్స నిమిత్తం మొదట శంకర్‌పల్లి లలిత ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ 8వ తేదీన మధ్యాహ్నం 01:15 గంటలకు వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతురాలికి తరచుగా ఫిట్స్ రావడం వల్ల మానసికంగా ఆందోళనకు గురై ఉరి వేసుకుని ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అనుమానస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డంపింగ్ యార్డులో వ్యక్తి దారుణ హత్య

- మొబైల్ ఫోన్ చోరీ విషయంలో గొడవ
- దాడి చేసి హత్య చేసినట్లు నిందితుడి స్వచ్ఛంద వాంగ్మూలం

**పద్మక్రాంతి అక్టోబర్ 08, (చేవేళ్ల ప్రతినిధి):**

డంపింగ్ యార్డులో ఓ వ్యక్తి అతి దారుణంగా హత్యకు గురైయ్యాడు. మొబైల్ ఫోన్ చోరీ విషయంలో గొడవ ఇవ్వురి నిందితుల మధ్య ఘర్షణ కారణంగా ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేసినట్లు నిందితుడి స్వచ్ఛంద పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. ఈ సంఘటన ఈనెల 7వ తేదీన రాత్రి సుమారు 23:00 నుండి 23:30 గంటల మధ్య, చేవెళ్ల మండలం కందవాడ గ్రామ పరిధిలోని డంపింగ్ యార్డు వద్ద చోటుచేసుకుంది. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 13:20 గంటలకు ఒక వ్యక్తి స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట హాజరై, సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసుల ఎదుట వెల్లడించాడు. ప్రాథమిక విచారణలో తెలిసిన వివరాల ప్రకారం సంబంధిత వ్యక్తులు చేవెళ్ల బస్‌స్టాండ్ వద్ద ఉన్న సమయంలో సుమారు 40--45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను చోరీ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మొబైల్ ఫోన్‌ను తిరిగి ఇవ్వాలని బాధితుడు డిమాండ్



చేయడంతో, విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించడంతో అతడిని మభ్యపెట్టి కందవాడ డంపింగ్ యార్డు వద్దకు తీసుకెళ్లినట్లు వెల్లడైంది. అక్కడ ఒక షెడ్‌లోకి తీసుకెళ్లి మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని బాధితుడిపై ఒత్తిడి చేసినట్లు, బాధితుడు పాస్‌వర్డ్ చెప్పడానికి నిరాకరించడంతో మొదట చేతులతో, అనంతరం చెక్క కర్రలతో దాడి చేసినట్లు నిందితుడి వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఈ దాడిలో బాధితుడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను మృతి చెందినట్లు వెల్లడైంది. అనంతరం సంఘటనకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో బాధితుడి మొబైల్ ఫోన్‌ను డంపింగ్ యార్డులో మండుతున్న/కాలుతున్న ప్రదేశంలో పడవేసినట్లు కూడా వెల్లడైంది. ఈ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సంబంధిత ఆధారాలను సేకరించేందుకు చర్యలు చేపట్టారు. మృతుడి గుర్తింపు, సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఇతర నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు చేపట్టి, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగులు తగ్గితే చీకటే

- సబ్ స్టేషన్లలో ఉన్నతాధికారి ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్, అక్టోబర్ 8 (పద్మాక్రాంతి ):**

జిల్లాలోని 220 కేవీ మహబూబాబాద్, 132 కేవీ అయ్యగారిపల్లి,132 కేవీ గూడూరు విద్యుత్ ఉపకేంద్రాలలో విద్యుత్ భారం పరిస్థితిని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పనుల విభాగ సంచాలకులు టి. మధుసూదన్ గురువారం పరిశీలించారు. ఉపకేంద్రాలలో ప్రస్తుత విద్యుత్ భారం,పరివర్తకాల స్థాయి,33 కేవీ విద్యుత్ మార్గాల భారం,విద్యుత్ ఒత్తిడి స్థాయిలు, విద్యుత్ సామర్థ్య సూచీని పరిశీలించారు. విద్యుత్ సామర్థ్య సూచీని నిర్దేశిత స్థాయిలో ఉంచాలని, సామర్థ్య పెంపు పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. 33 కేవీ స్థాయిలో విద్యుత్ ఒత్తిడిని ప్రమాణాల మేరకు నిర్వహించాలని, పరివర్తకాల స్థాయిలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వినియోగదారులకు స్థిరమైన విద్యుత్ అందించాలని సూచించారు. విద్యుత్ మార్గాల పేర్లను సులభంగా గుర్తించే విధంగా మార్చాలని తెలిపారు. పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ దర్శన్ కుమార్,విభాగ ఇంజనీర్లు హీరాలాల్, కోటేశ్వర్ రావు, తిరుపతి,సహాయ విభాగ ఇంజనీర్లు సంగీత,రమేష్, సహాయ ఇంజనీర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అడ్డంగా బుక్కైన మల్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, (పద్మక్రాంతి)**

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రవర్తన దుమారం రేపుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులతో మాట్లాడేందుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఆర్టీసీ బస్సు ఎక్కారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నుంచి యామ్జాల్ వైపు వెళున్న బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో.. ఆయన ఓ కళాశాల విద్యార్థినితో మాట్లాడుతూ ఆమెను అసభ్యకరంగా తాకినట్లు ఉన్న వీడియో దృశ్యాలు బయటకు రావడంతో వివాదం రాజుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై చిన్మయి శ్రీపాద సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళలు, అమ్మాయిల పట్ల ఎలా ప్రవర్తించాలి, వారిని తాకకుండా ఎలా ఉండాలో కాంగ్రెస్ పార్టీ తమ మగ ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది అంటూ ఆమె ఘాటుగా విమర్శించారు. ఎదుటి వ్యక్తి అంగీకారం అనే ప్రాథమిక భావనపై సదరు ఎమ్మెల్యేకు కనీస అవగాహన లేదని ఆమె మండిపడ్డారు. శారీరక స్పర్శ విషయంలో మహిళ అసౌకర్యంగా భావించినప్పుడు నాయకుడి వయస్సుతో సంబంధం ఉండదని ఆమె తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. మరోవైపు ఈ వ్యవహారం



రాజకీయ రంగు పులుముకుంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే బహిరంగంగా ఇలాంటి అసభ్య ప్రవర్తనకు పాల్పడటం సిగ్గుచేటని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై కాంగ్రెస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమయ్యే క్రమంలో ప్రజాప్రతినిధులు కనీస హుందాతనాన్ని పాటించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి చర్చనీయాంశంగా మార్చింది. మహాలక్ష్మి పథకం ప్రచారం కోసమంటూ బస్సు ఎక్కి విద్యార్థిని పట్ల అనుచితంగా వ్యవహరించారన్న ఆరోపణలు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలోకి నెట్టాయి. ఈ వివాదంపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నుంచి ఎలాంటి వివరణ వస్తుందోనని ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# చేవెళ్లలో వివాదంగా మారిన చోరీ: డంపింగ్ యార్డ్ వద్ద గొడవ.. ఒకరి హత్య

**రంగారెడ్డి**

చేవెళ్ల బస్టాండ్ ఆవరణలో చోటుచేసుకున్న ఓ చోరీ ఘటన చివరకు హత్యకు దారితీసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల గ్రామానికి చెందిన కొజ్జంగి కృష్ణ, సాయి విజయ్,రాజు అనే నలుగురు వ్యక్తులు కలిసి బస్టాండ్లో ఉన్న వికారాబాద్ జిల్లా కొడంగల్ కు చెందిన ఓ వ్యక్తి చేవెళ్ల బస్టాండ్ లో ఉండగా ఆ వ్యక్తి దగ్గర సెల్ఫోన్, ఏటీఎం కార్డుతో పాటు కొంత నగదును దొంగిలించారు. బాధితుడు తన ఫోన్ గురించి నిలదీయగా, చేవెళ్ల మున్సిపల్ కందవాడ సమీపంలోని డంపింగ్ యార్డ్లో దాచిపెట్టామని కృష్ణ, సాయి ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై ముగ్గురు వ్యక్తులు కలిసి వెళ్లారు అని తెలిపారు. దీంతో ఆ ఫోన్ తిరిగి తెచ్చుకునేందుకు బాధితుడు, నిందితులు ముగ్గురూ కలిసి డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లారు. అయితే, అక్కడ వారి మధ్య తీవ్ర స్థాయిలో గొడవ, కర్రలతో కొట్టుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే ఆ వ్యక్తిని మర్డర్ చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. దొంగతనానికి పాల్పడిన నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు.

# ఫతేనగర్లో నాలా పూడికతీత పనులు

- వరద ముప్పు తప్పేలా హైడ్రా చర్యలు
- రంగంలోకి దిగిన హైడ్రా మెట్..
- డీఆర్ ఎఫ్ బృందాలు
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, అక్టోబర్ 07**

ర్షం పడితే నీట మునిగే పరిస్థితి ఫతేనగర్ – బాలానగర్ పారిశ్రామిక వాడది. ఇప్పుడా పరిస్థితులు మారనున్నాయి. ఫతేనగర్ ప్రాంతాల్లో నాలా పూడిక తీత పనులను హైడ్రా ప్రారంభించింది. కల్వర్టుల వద్ద పూడిక తీస్తే సరిపోదని హైడ్రా గ్రహించింది. నాలా పొడుగునా పూడికను తొలగిస్తే తప్ప వరద ముప్పు తప్పదని భావించింది. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు హైడ్రా శ్రీకారం చుట్టింది. మాన్సూన్ ఎమర్జనీ టీమ్(మెట్), డిజాస్టర్ రెస్పాన్స్ (డీఆర్ ఎఫ్) బృందాలను రంగంలోకి దించింది. ఫతేనగర్ – బాలానగర్ పరిసరాల్లో పూడిక తీత పనులు ఎలా సాగుతున్నాయనేది హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు సంబంధిత శాఖల అధికారులతో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ శ్రీ వర్ల పాపయ్యగారు కూడా కమిషనర్ వెంట ఉన్నారు. ల్యాంగ్ ఆర్మ్ హ్యాండ్ జేసీబీతో పూడికను తొలగించే పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. నాలా పొడుగునా ఆక్రమణలుంటే గుర్తించి వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువ ఆరంభంలో 25 మీటర్లు.. ఫతేనగర్ ప్రాంతాల్లో 40 మీటర్ల వెడల్పు ఉండాల్సిన నాలా కబ్జాలకు గురై కుంచించుకుపోయిందని హైడ్రా కమిషనర్ దృష్టికి స్థానిక అధికారులు తీసుకువచ్చారు. త్వరలోనే అక్కడి పారిశ్రామిక యూనిట్ల వారితో సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద కాలువకు అడుగడుగునా ఆటంకాలు..

పరికి చెరువు, ఐడీఎల్ చెరువు నుంచి వచ్చే కూకట్‌పల్లి వరద కాలువకు గౌతంనగర్ పరిసరాల్లో ఫాక్స్ సాగర్ వరద కాలువ కలుస్తుంది. ఆరంభంలో 25 మీటర్లు, తర్వాత 40 మీటర్లకు పైగా ఉండాల్సిన వరద కాలువకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పడ్డాయి. ఫతేనగర్, బాలానగర్ పరిసరాల్లో పారిశ్రామిక వాడ లే ఔట్ ప్రకారం వరద కాలువ విస్తీర్ణం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. ఎక్కడికక్కడ కబ్జాలకు గురై



కుంచించుకుపోయింది. దీనికి తోడు పెద్దమొత్తంలో పూడిక పేరుకుపోవడంతో ఏమాత్రం వర్షం పడినా పరిసర ప్రాంతాలను ముంచెత్తడం సాధారణంగా మారింది. ఇదే వరద కాలువకు మురుగు నీటితో పాటు.. పారిశ్రామిక ప్రాంతాల నుంచి వ్యర్థ జలాలు కూడా తోడయ్యాయి. దీంతో ఆయా పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. భూగర్భ జలాలు కూడా కలుషితమై ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై బాలానగర్ పారిశ్రామిక వాడకు చెందిన వివిధ సంస్థల యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాలువ హద్దుల ప్రకారం నిర్మాణాలు చేపట్టినా.. కొంతమంది ఆక్రమణలకు పాల్పడగా.. వరద సాఫీగా వెళ్లని పరిస్థితి ఉందని వాపోయారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికతో పాటు.. ఆక్రమణలను తొలగిస్తే చాలావరకు ఉపశమనం ఉంటుందని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో కోరారు.

### ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల

# సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీ ఈటల రాజేందర్

**సికింద్రాబాద్**



దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించి, పర్మినెంట్ ఉద్యోగులుగా కొనసాగిస్తున్నాయి. అయితే తెలంగాణలో మాత్రం ఇంతకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.

హెల్త్ డిపార్ట్మెంట్లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, టెక్నికల్ సిబ్బంది తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని అన్నారు.

ఎన్ హెచ్ ఎం పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉద్యోగుల విధివిధానాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. గత 10 15 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న సుమారు 17 వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను డాక్టర్ల నుంచి టెక్నికల్ సిబ్బంది వరకు పర్మినెంట్ చేయాలన్న వారి డిమాండ్ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని అన్నారు.

ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 13న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు ఔఊఓ ఉద్యోగులు చేపట్టనున్న ధర్నాకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఔఊఓ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఎలాబడితే అలా తినడం కాదు...



అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నాయి.. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నాయి.. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలా మందికి అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలియదు. అరటిపండులో ఇందులో పొటాషియం.. విటమిన్ :6, విటమిన్ అ, ఫైబర్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఒక మీడియం అరటిపండులో సుమారు 100–110 కేలరీలు, 93శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయని డైటీషియన్లు చెబుతున్నారు. అల్పాహారంతోపాటు: ఖాళీ కడుపుతో కంటే ఓట్స్, గంజి లేదా పాలతో అరటిపండు తినడం మంచిది. దీనిలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇది మీ జీవక్రియను పెంచుతుంది. వ్యాయామానికి ముందు: వ్యాయామానికి 30 నిమిషాల ముందు అరటిపండు తినడం.. ద్వారా తక్షణ శక్తిని పెంచుతుంది. ఇది కండరాల తిమ్మిరిని నివారిస్తుంది. సాయంత్రం స్నాక్‌లా: భోజనం, రాత్రి భోజనం మధ్య ఆకలి తగ్గినప్పుడు అరటిపండ్లు ఆరోగ్యకరమైన ఎంపిక. అవి జంక్ ఫుడ్ కోరికలను తగ్గించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో: ఇందులో అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో కాల్షియం–మెగ్నీషియం సమతుల్యత దెబ్బతింటుంది. రాత్రిపూట: అరటిపండ్లు చల్లదనాన్ని కలిగి ఉంటాయి. ఇది కఫం, దగ్గు లేదా జలుబు సమస్యను పెంచుతుంది. పడుకునే ముందు: ఇది జీర్ణం కావడానికి కష్టంగా ఉంటుంది. కడుపులో భారమైన అనుభూతిని కలిగిస్తుంది. శక్తిని పెంచుతుంది: అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు (సుక్రోజ్, ఫ్రక్టోజ్ మరియు గ్లూకోజ్) సమృద్ధిగా ఉంటాయి. అందుకే అథ్లెట్లు వ్యాయామానికి ముందు లేదా తర్వాత అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు.

# పాలతో వీటిని కలుపుకొని తాగితేదిమ్మతిరిగే ప్రయోజనాలు



పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించేందుకు దోహదపడుతాయి. అయితే పాలలో కొన్ని పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల మీరు రెట్టింపు శక్తిని పొందవచ్చు. జిమ్‌కు వెళ్లే వాళ్లు శక్తినికి పెంచుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమం ఉండొచ్చు. కాబట్టి పాలలో కలుపుకొని తీసుకోవాల్సి ఆహారాలు ఏవో తెలుసుకుందాం పదండి. పాలు మన రోజువారీ ఆహారంలో కీలక పాత్రను పోషిస్తాయి.

# రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలి?



గురుగ్రామ్‌లోని వేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని వేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు. దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, మీరు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

# తులసి.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం



తులసి మొక్క. దాని ఆకులు, కాండం, వేరు భాగాలతో సహా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఇది కేవలం ఒక మొక్క మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఒక వరం. తులసి ఒక అడాప్టోజెన్ వలె పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చుకోవడానికి.. మానసిక సమతుల్యతను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది మీ శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోథ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ–డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది బరువు పెరుగుట, అధిక ఇన్సులిన్, అధిక కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధకత, రక్తపోటును తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. తులసి జీవక్రియ ఒత్తిడిని లక్ష్యంగా చేసుకుంటుంది.. తద్వారా బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తులసిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఒత్తిడి, ఆందోళన, మంటను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. ఆర్థరైటిస్ లేదా ఫైబ్రోమయాల్జియా వంటి కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. తులసి కడుపుకు సహజ రక్షణను అందిస్తుంది, ఆమ్లత్వాన్ని తగ్గించి, శ్లేష్మ స్రావాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు, దగ్గు, ఫ్లూ, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం పొందడంలో తులసి అద్భుతంగా పనిచేస్తుంది. రెగ్యులర్ తులసి వినియోగం తలనొప్పి నుండి ఉపశమనం, ఆందోళన, నిరాశ తగ్గింపు, మంచి నిద్రకు దారితీస్తుంది. అజీర్ణం, పేగు పరాన్నజీవులు, అల్సర్లు, వాంతులు, ఇతర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా తులసిని ఉపయోగిస్తారు. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పిని తగ్గించడంలో, వాటిని నివారించడంలో ఇది సహాయపడుతుంది.

# ఇలా కూడా సంతోషంగా జీవించవచ్చు....



కన్నడ,తమిళ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి రమ్య, గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. 43 ఏళ్ల వయసొచ్చినా పెళ్లి చేసుకోకపోవడంపై నిత్యం పలు ప్రశ్నలు ఎదురవుతుండగా.. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. పెళ్లి చేసుకోవడం జీవితంలో అంత ముఖ్యమా అని ప్రశ్నించిన ఆమె, అది తన వ్యక్తిత్వాన్ని ఎప్పటికీ నిర్వచించలేదని స్పష్టం చేశారు. అలాగే పెళ్లి చేసుకోకుండా ఆనందంగా జీవించవచ్చని అన్నారు. సంతోషంగా ఉండటమే అత్యంత ముఖ్యమని, సమాజం ఒత్తిడి తెచ్చినా మీకు ఏది కావాలో మీరే ఎంచుకోవాలని సూచించారు. అయితే తాను పెళ్లికి వ్యతిరేకం కాదన్న రమ్య.. ఇద్దరి మధ్య మంచి స్నేహం, ఒకే రకమైన విలువలు, పరస్పర అవగాహన ఉంటే వివాహ బంధం అందంగా మారుతుందని చెప్పారు. మనుషుల్లో వచ్చే మార్పుల వల్లే సమస్యలు వస్తాయని, మంచి స్నేహితులైతే పెళ్లి చేసుకోవడం మంచి ఆలోచన అని తెలిపారు. కేవలం సామాజిక ఒత్తిడి వల్ల మాత్రం ఎవరూ పెళ్లి చేసుకోకూడదని సలహా ఇచ్చారు. ఇక పెళ్లి చేసుకోవడానికి ఎవరైనా దొరికారా అనే ప్రశ్నకు బదులిస్తూ.. తనకు ఇంకా అలాంటి సరైన వ్యక్తి దొరకలేదని, ప్రస్తుతం తాను ఆ ప్రయత్నం కూడా చేయడం లేదని, పూర్తిగా పనితో బిజీగా ఉన్నానని రమ్య తేల్చిచెప్పారు. ఇక రమ్య కామెంట్స్‌పై కొందరు విమర్శలు చేస్తుండగా.. మరికొందరు మాత్రం ఆమె చెప్పింది నిజమని అంటున్నారు.

# ఆ ఆనందం కోసం ఎదురు చూస్తున్నా...

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల 'మా ఇంటి బంగారం' మూవీతో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉండటంతో కొద్దికాలం పాటు సినిమాలకు దూరంగా ఉంటూ పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. అయినప్పటికీ సోషల్ మీడియాలో నిత్యం ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్న ఆమె,
తన బేబీ బంప్ ఫొటోలతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో టచ్‌లోనే ఉంటున్నారు.
ఇదిలా ఉంటే.. తాజాగా, ఈ టాలెంటెడ్ బ్యూటీ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అయిన 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' మ్యాగజైన్ కవర్ పేజీపై చోటు దక్కించు కుని హాట్ టాపిక్‌గా నిలిచారు. ఈ సందర్భంగా.. తన వ్యక్తిగత జీవితంలో రాబోతున్న సరికొత్త మార్పులు, మాతృత్వపు అద్భుతమైన అనుభూతుల గురించి ఆమె మనసు విప్పి మాట్లాడారు. తన జీవితం పూర్తిగా మారిపోవడానికి, సరికొత్త బాధ్యతలను స్వీకరించడానికి తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని సమంత స్పష్టం చేశారు. తన రాబోయే బేబీ బంగారం కోసం ఎంతో ఆతృతగా, ఆనందంగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్న ఆమె, జీవితంలో మొదలుకాబోతున్న ఈ కొత్త అధ్యాయాన్ని ఎంతో సానుకూలంగా స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నాననే భావాన్ని అందరితో పంచుకున్నారు.



# సూర్యా 47 అదిరిపోయే టైటిల్ ఫిక్స్

ఇటీవల వచ్చిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కోలీవుడ్ స్టార్ హీరో సూర్.. ఇప్పుడు తన తదుపరి చిత్రం నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చి ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపరిచాడు. సూర్య ప్రధాన పాత్రలో, 'ఆవేశం' లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన జీతూ మాధవన్ దర్శకత్వంలో రాబోతున్న క్రేజీ పాజెక్టు 'సూర్యా 47'. తాజాగా ఈ మూవీ టైటిల్ రివీల్ చేస్తూ పవర్ ఫుల్ టీజర్‌తో పాటు అదిరిపోయే పోస్టర్‌ను వదిలారు. అయితే.. గతకొద్ది రోజులుగా ఈ సినిమాకు 'సీన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు నెట్టింట పుకార్లు షికార్లు చేసిన విషయం తెలిసిందే. అభిమానుల్లో నెలకొన్న క్యూరియాసిటీకి చెక్ పెడుతూ.. ఈ చిత్రానికి ముందుగా ఊహించినట్లే 'సీన్ (రాజీవనివ)' అనే టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఇక రిలీజ్ చేసిన టైటిల్ టీజర్‌లో షార్ట్ అండ్ టీ షర్ట్‌లో నయా మేకోవర్‌లో కనిపిస్తూ స్టైలిష్ ఎంట్రీతో అదరగొట్టాడు సూర్య. పోలీసాఫీసర్ భుజంపై చేయి వేసి జైలులో ఖైదీల మధ్య నుంచి నడుచుకుంటూ వస్తోన్న సీన్ ఫ్యాన్స్‌లో గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఇక ఈ టీజర్‌తో 'సీన్' సినిమాలో సూర్యలోని నయా యాంగిల్‌నుచూపించబోతున్నట్లు హింట్ ఇచ్చేశారు మేకర్స్. కాగా.. ఈ మూవీలో సూర్యకు జోడీగా నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 'ప్రేమలు' ఫేమ్ మలయాళ నటుడు నస్లెన్ కీలక పాత్రలో పోషిస్తున్నాడు. మలయాళ సంగీత దర్శకుడు సుశిన్ శ్యామ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




# 15 ఏళ్ళ నా కల నెరవేరింది...



తెలుగు ప్రేక్షకులను అలరించేలా విభిన్నమైన, ఆసక్తికరమైన కథాంశాలతో ముందుకు సాగుతున్న జీ5 మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను అందుబాటులోకి తీసుకురాబోతుంది. అదే 'పంచనామా' సిరీస్. నటుడు భరత్ శ్రీనివాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జీ5లో స్ట్రీమింగ్ కాబోతుంది. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. హైదరాబాద్‌లో ప్రివ్యూ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత, షో రన్నర్ ఉదయభాను మాట్లాడుతూ,'నిర్మాతగా మారాలనేది నా సాధారణ కల కాదు. దాదాపు 15 ఏళ్లుగా ఒక తపస్సు చేస్తున్నాను. టెలివిజన్‌లోనే పుట్టాను, ఉదయభాను కాస్తా హృదయ భానుగా మారింది అక్కడే.. అందుకే టెలివిజన్ నుంచే నా ప్రొడక్షన్ మొదలుపెట్టాలని ఇన్నేళ్లుగా ఎన్ని ప్రయత్నాలు చేశానో, ఎంత మంచి కంటెంట్ మోసుకుంటూ ఎక్కడికెక్కడికో వెళ్లానో నాకే తెలుసు. వచ్చేవారం, వచ్చే నెల మొదలవుతుంది అనుకుంటూనే ఆగిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.